APTEL/25/A0055

newsnedu.com

# న్యూస్ నేడు

మంగళవారం, అక్టోబర్ 13 2026

సంపుటి : 02 ● సంచిక : 195 ● పేజీలు : 8 ● వెల రూ.4/-

తెలుగు దిన పత్రిక

Simultaneously Published from Kurnool ANDHRA PRADESH & TELANGANA, VIJAYAWADA, SRI POTTI SRIRAMULU NELLORE, KRISHNA, CHITTOOR



## వెంకటాద్రి యాప్ ప్రారంభించిన చంద్రబాబు నాయుడు



తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే యాత్రికుల సౌకర్యార్థం తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఒక నూతన నావిగేషన్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. 'వెంకటాద్రి' పేరుతో రూపొందించిన ఈ అప్లికేషన్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. తిరుమలపై భక్తులు క్యూలైన్లు, వసతి గృహాలు, అన్నప్రసాద కేంద్రాల వంటి కీలక ప్రాంతాలను సులభంగా గుర్తించడానికి ఇది దోహదపడుతుంది. ఇంటర్నెట్ సిగ్నల్ అందుబాటులో లేని సమయంలో కూడా జీపీఎస్ ఆధారంగా ఆఫ్‌లైన్ విధానంలో ఇది పనిచేయడం దీని ప్రత్యేకత. తెలుగుతో పాటు ఐదు భాషల్లో పనిచేసే ఈ యాప్‌లో 'గోవింద' అనే ఏఐ వాయిస్ అసిస్టెంట్‌తో పాటు, అత్యవసర వైద్య సేవల కోసం లొకేషన్ ట్రాకింగ్ సదుపాయం కూడా కలదు. దీనిని ఆపిల్ యాప్ స్టోర్, గూగుల్ ప్లే స్టోర్‌ల నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

**తిరుపతిని అంతర్జాతీయ ఆధ్యాత్మిక నగరంగా మార్చేందుకు భారీ ప్రణాళిక**

ఈ యాప్ ఆవిష్కరణ సందర్భంగా తిరుపతి నగరాన్ని ప్రపంచస్థాయి ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం మరో భారీ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. తుడా మరియు టీటీడీ భాగస్వామ్యంలో రూ.3,222 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులను సీఎం చంద్రబాబు సచివాలయం నుంచి వర్చువల్ పద్ధతిలో ప్రారంభించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న వెంకటేశ్వర స్వామి భక్తుల విశ్వాసాలకు నిలయమైన తిరుపతిలో మౌలిక వసతులను సమగ్రంగా పునర్నిర్మించడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఈ సందర్భంగా సీఎం పేర్కొన్నారు.

**అలిపిరి వద్ద రూ.2,750 కోట్లతో సమీకృత యాత్రికుల టౌన్‌షిప్**

తిరుమల కొండపై రద్దీని

మిగతా 2వ పేజీలో..

## శ్రీశైలం డ్యాంకు వరల్డ్ రికార్డు గుర్తింపు




శ్రీశైలం డ్యాంకు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ లండన్ ప్రధానం. ఆసియా ఖండంలోని అతిపెద్ద దిగా గుర్తించబడిన శ్రీశైలం ఆధునిక దేవాలయమైన డ్యాంకు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లండన్ వారు ప్రత్యేక గుర్తింపును గావించి ధ్రువీకరణ పత్రాన్ని ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సోమవారం నాడు శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి ఏపీ జెన్కో అతిథి గృహంలో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లండన్ జాయింట్ సెక్రెటరీ ఇలియాజర్ గుర్తింపు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జల వనరుల శాఖ,ఏపీ జెన్కో, ఏపీ ట్రాన్స్కో తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లండన్ జాయింట్ సెక్రెటరీ మాట్లాడుతూ శ్రీశైలం డ్యామ్ కు నాలుగు విధములైన ప్రత్యేకతలను గుర్తించి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ నందు శ్రీశైలం డ్యాం పేరును నమోదు చేయడం జరిగిందని తెలిపారు. శ్రీశైలం జలాశయం కు అమర్చిన ఒక్కొక్క గేటు 55/60 సైజు కలిగిన అతిపెద్ద గేట్స్ డ్యామ్ అని, ఉన్నటువంటి పారామీటర్స్ లో 25.4 లక్షల వాటర్ సామర్థ్యం కలిగిందని, 2009వ సంవత్సరంలో అత్యధిక క్యూసెక్కుల వరదనీరు వచ్చి చేరినప్పటికీ

మిగతా 2వ పేజీలో..

## ఆర్థిక శాస్త్రంలో ఇద్దరికి నోబెల్




2026 సంవత్సరానికి ఆర్థిక శాస్త్రంలో నోబెల్ బహుమతిని అమెరికాకు చెందిన ఆర్థికవేత్తలు రాబర్ట్ ఈ. హాల్, మైఖేల్ వుడ్‌ఫోర్డ్ సంయుక్తంగా గెలుచుకున్నారు. స్థూల ఆర్థిక వ్యవస్థను స్థిరంగా ఉంచేందుకు అవసరమైన సూక్ష్మ ఆర్థిక పునాదులపై చేసిన పరిశోధనలకు గుర్తింపుగా వీరిని ఈ పురస్కారానికి ఎంపిక చేశారు. అక్టోబర్ 12న స్టాక్‌హోమ్‌లోని రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ఈ అవార్డును ప్రకటించింది.

**ఆర్థిక శాస్త్రంలో నోబెల్ సాధించిన ఇద్దరు ఎవరు?**

ఈ ఏడాది పురస్కారానికి ఎంపికైన ఇద్దరు ఆర్థికవేత్తలు తమ పరిశోధనలతో ఆధునిక ఆర్థిక విధానాల రూపకల్పనకు కీలకమైన సహకారం అందించారు.

రాబర్ట్ ఈ. హాల్: అమెరికాలోని స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయంతో అనుబంధం ఉన్న ఆర్థికవేత్త. వినియోగం, ఆర్థిక వృద్ధి, వ్యాపార చక్రాలపై ఆయన పరిశోధనలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

మైఖేల్ వుడ్‌ఫోర్డ్: న్యూయార్క్‌లోని కొలంబియా విశ్వవిద్యాలయానికి చెందిన ఆర్థికవేత్త. ద్రవ్య విధానం, ద్రవ్యోల్బణ అంచనాలు, కేంద్ర బ్యాంకుల నిర్ణయాలపై ఆయన పరిశోధనలు ప్రసిద్ధి చెందాయి.

వీరికి నోబెల్ బహుమతి ఎందుకు వచ్చింది?

స్థూల ఆర్థిక స్థిరీకరణకు సూక్ష్మ ఆర్థిక పునాదులపై చేసిన కృషికి వీరికి ఈ పురస్కారం దక్కింది. ప్రజలు తమ వినియోగం, పొదుపు, పెట్టుబడుల విషయంలో తీసుకునే నిర్ణయాలు, వ్యాపార సంస్థల ఆర్థిక నిర్ణయాలు మొత్తం దేశ ఆర్థిక వ్యవస్థపై ఎలాంటి ప్రభావం చూపుతాయో అర్థం చేసుకోవడంలో వీరి పరిశోధనలు ఉపయోగపడతాయి. ఈ పరిశోధనలు ద్రవ్యోల్బణం, ఆర్థిక మాంద్యం, ఇంధన సంక్షోభాలు వంటి పరిస్థితుల్లో ప్రభుత్వాలు, కేంద్ర బ్యాంకులు సరైన విధానాలను రూపొందించేందుకు తోడ్పడతాయి. ఆర్థిక వ్యవస్థలో ప్రజల అంచనాలు, వినియోగ ధోరణులు ఎలా మారుతాయో అర్థం చేసుకోవడంలోనూ వీటి ప్రాధాన్యం ఉంది. 2026 ఆర్థిక శాస్త్ర పురస్కారం కింద మొత్తం 12 మిలియన్ స్వీడిష్ క్రోనాలు ప్రకటించారు. ఇది సుమారు 1.2 మిలియన్ అమెరికన్ డాలర్లకు సమానం. ఈ మొత్తాన్ని ఇద్దరు విజేతలు సంయుక్తంగా అందుకోనున్నారు.

**: ఆర్థిక శాస్త్ర నోబెల్ బహుమతి ప్రత్యేకత ఏమిటి?**

ఈ పురస్కారం అధికారిక పేరు స్వెరిజెస్ రిక్స్‌బ్యాంక్

మిగతా 2వ పేజీలో..

## నిరసన వేదిక గుర్తింపు రద్దుపై అభిజీత్ దిప్కే సంచలన వ్యాఖ్యలు



: దేశ రాజధాని ఢిల్లీలో నిరసనలకు వేదికగా ఉన్న జంతర్ మంతర్‌కు ఆ హోదాను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడంపై కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దిప్కే స్పందించారు. ఇప్పుడు దేశమంతా 'జంతర్ మంతర్' అవుతుందని ఆయన పేర్కొన్నారు. సోమవారం ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'వారు (కేంద్రం) జంతర్ మంతర్‌ను అధికారిక నిరసన స్థలం జాబితా నుంచి తొలగించారు. అవును, అది ఇకపై నిరసన స్థలం కాదు. ఏదేమైనా ఒక పిరికి నియంత దానిని యుద్ధ క్షేత్రంగా మార్చేశారు. ఇక దేశమంతా జంతర్ మంతర్ అవుతుంది' అని అందులో పేర్కొన్నారు. అలాగే,

మిగతా 2వ పేజీలో..

## ఏపీలో 17 నగరపాలక సంస్థల మేయర్ రిజర్వేషన్లు ఖరారు




ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ వేగవంతం అయింది. రాష్ట్రంలోని మొత్తం 17 మున్సిపల్ కార్పొరేషన్ల మేయర్ పదవుల రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఖరారు చేసింది. మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ఇందుకు సంబంధించి జీవో నంబర్ 252ను విడుదల చేసింది. ఈ తాజా నిర్ణయంతో ఏపీ మేయర్ రిజర్వేషన్లు 2026 ఆధారంగా వివిధ వర్గాలకు చెందిన నాయకులు తమ రాజకీయ

మిగతా 2వ పేజీలో..

## జల కాలుష్యంలోనే గోదావరి 'పుష్కరం'



నదీజలాల సజీవతను సంరక్షించే దిశగా భారతీయ జనతా పార్టీ కేంద్రాధికారం చేపట్టిన తర్వాత భారతీయ ఆధ్యాత్మికతకు, మత ఔన్నత్య జీవన విలువలకు మరింత ప్రాధాన్యత పెరిగింది. ఆధ్యాత్మిక పర్యటనలకు ప్రభుత్వపరంగా ఆదరణ, ప్రోత్సాహం లభి స్తోంది. స్నానఘట్టాలు, దేవాలయాల సుందరీకరణ, పారి శుధ్య నిర్వహణ, యాత్రికులకు రవాణా సౌకర్యాలు, ప్రత్యేక వసతి ఏర్పాట్లు, ప్రత్యేక రైలు ఏర్పాటు చేయడం పట్లరాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు శ్రద్ధ వహిస్తున్నాయి. కాని గోదావరి, కృష్ణా వంటి నదీజలాల సజీవతను సంరక్షించే దిశగా ప్రభు త్వాలు చర్య తీసుకోవడం లేదు. మహానగరాల కాలుష్యం, నదీ తీరాల పరిశ్రమల కాలుష్యం ఏ స్థాయికి చేరిందంటే, స్నానాల మాట దేవుడెరుగు కనీసం నీళ్లను పుక్కిట పట్టడం కూడా భయపడాల్సిన పరిస్థితి నెలకొని ఉంది. విపరీతజన సమ్మర్థంలో ఒకరినొకరు తోసుకుంటూ ముందుకు వె ళ్లాలని ఆశించేవారికి దురదృష్టవశాత్తు తప్పించుకోలేని ప్రమాదాల లో చిక్కుకొంటామనే ఆలోచన ఆ సమయంలో ఉండదు. వెనక్కి సురక్షితంగా రావటానికి తొట్రుపాటు, ఆందోళన, నిస్సహాయత కారణంగా మరింత తొక్కిడిలో ఇరుక్కుపోయి పిల్లలు, వృద్ధులు, మహిళలు ప్రాణాలు కోల్పోతుంటారు.

గోదావరిఐదవది

పవిత్ర స్నానాల కోసం తాపత్రయపడే భక్తులు, పుణ్యం కోసం మహూర్తంలోనే స్నానం చేయాలనే మీడియా ద్వారా 144వ సంవత్సరాల పుష్కరపవిత్రత వంటి ప్రచారం గోదా వరి పుష్కర 2015 ఆరంభఘట్టాన్ని విషాదమయంచేసింది. కోట్లాదిగా యాత్రికులు తరలి రావాలనే ప్రభుత్వం పిలుపు ఇవ్వడం, ముహూర్త ప్రకటనలు, ప్రభుత్వం పర్యాటక ఆదా యం పెంచుకోవాలనే అత్యాశ, భక్తజనులు ఎదుర్కొనే అధి కారుల అనుభవ శూన్యత కారణంగా యాత్రికులు ప్రాణాలు పోగొట్టుకొంటున్నారు. 21వ శతాబ్దంలో తృతీయ దశాబ్దం లోకి, మూడు సంవత్సరాలలో అడుగుపెట్టనున్న, తెలుగు భక్తజన సందోహానికి 2027 పుష్కర సన్నాహం ప్రచారం ప్రారంభమైంది. మళ్లీ పుష్కరాలకు ఎవరు ఉంటారో, ఎవరు ఉండరో అనే తాత్త్విక చింతన ఉండనే ఉంది. పవిత్ర పుష్క రుడు నదిలో ప్రవేశించే, నదుల వరుసలో గోదావరిఐదవది. బాసర, ధర్మపురి, కాళేశ్వరం, భద్రాచలం, రాజమండ్రి,

మిగతా 2వ పేజీలో..

## నేపాల్ వరదలు.. చిక్కుకుపోయిన 150 మంది టూరిస్టులు



నేపాల్ దేశంలో చోటుచేసుకున్న ఆకస్మిక వరదలు తీవ్ర వినాశనాన్ని మిగిల్చాయి. ఒక్కసారిగా విరుచుకుపడిన ప్రవాహాల ధాటికి దాదాపు 40 ఇళ్లు నీటమునిగి కొట్టుకుపోగా, 6 ప్రధాన బ్రిడ్జిలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఈ ఊహించని జలప్రళయంలో 10 మందికి పైగా స్థానికులు గల్లంతైనట్లు ప్రాథమిక సమాచారం అందుతోంది. వరదల

మిగతా 2వ పేజీలో..

## శ్రీశైలం డ్యాంకు వరల్డ్ రికార్డు గుర్తింపు



**మొదటి పేజి తరువాయి..**

తట్టుకొని నిలబడగలిగిందని, చెక్కుచెదరని కట్టడం గా గుర్తించడం జరిగిందని చెప్పారు.అదేవిధంగా 980 సముద్ర మట్టం నుంచి 980 అడుగుల ఎత్తు కలిగిన డ్యామ్ గా ఉందని, ఇండియాలోనే అతిపెద్ద హైడ్రో ఎలక్ట్రికల్ విద్యుత్ పవర్ ప్లాంట్ ఉన్నటువంటిదని చెప్పారు.

**ఇంజనీర్ల ప్రతిభకు అద్దం పడుతున్న నిర్మాణం**

ఈ నాలుగు పారామీటర్స్ ను గుర్తించి పరిగణములోకి తీసుకొని తర్వాత శ్రీశైలం డ్యాం వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లండన్ లో లిఖించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అష్టాదశ శక్తిపీఠం ద్వాదశ జ్యోతిర్లింగం కలగలిసిన శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం, అదేవిధంగా శ్రీశైలం జలాశయం అనేది ఆధునిక దేవాలయంగా నెలకొని ఉన్నదని చెప్పారు.వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లండన్ వారు రికార్డులో ఎక్కించడం జరిగిందని వ్యాఖ్యానించారు. శ్రీశైలం జలాశయంకు ఇంత పెద్ద గుర్తింపు ఇచ్చినందుకు గాను వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లండన్ వారికి ఏపీ ప్రభుత్వం తరపున, జల వనరుల శాఖ,జెన్కో, ట్రాన్స్కో ఆయా శాఖల అధికారులు అందరి తరపున వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లండన్ వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలపడం జరుగుతుందని చెప్పారు. జలాశయ నిర్మాణం అనేది అప్పటి ఇంజనీర్ల గొప్పతనంకు నిలువెత్తు నిదర్శనమని 2009వ సంవత్సరంలో అతిపెద్ద వరదలు వచ్చిన ప్పటికి తట్టుకునే విధంగా ఇంజనీర్లు క్వాలిటీతో నిర్మించడం జరిగిందని తెలిపారు. అనేక విశిష్టలతో,ప్రత్యేకత ఉండే విధంగా శ్రీశైల జలాశయం రూపుదిద్దు కుందని అన్నారు. ఆసియా ఖండంలోని అతిపెద్ద డ్యామ్ గా శ్రీశైలం డ్యాం గుర్తింపు పొందిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం జలాశయం ఎస్సీ వేణుగోపాల్ రెడ్డి, ఏపీ జెన్కో, ట్రాన్స్కో అధికారులు, శ్రీశైలం తెదేపా ఇన్చార్జి యుగంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.మ్యాప్‌లు చూడండి

## ఏపీలో 17 నగరపాలక సంస్థల మేయర్ రిజర్వేషన్లు ఖరారు

**మొదటి పేజి తరువాయి..**

భవిష్యత్తుపై దృష్టి పెట్టారు.

**బీసీ, ఎస్సీ, ఎస్టీ స్థానాలు దక్కించుకున్న నగరాలివే**

ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం 17 మేయర్ స్థానాల్లో వివిధ వర్గాలకు సముచిత ప్రాధాన్యం లభించింది. ఎస్టీలకు ఒక స్థానం, ఎస్సీలకు రెండు మేయర్ పదవులు కేటాయించారు. బీసీ వర్గానికి ఐదు మేయర్ స్థానాలను రిజర్వ్ చేశారు. మంగళగిరి తాడేపల్లి మేయర్ పదవి ఎస్టీ జనరల్‌కు దక్కగా, కర్నూలు ఎస్సీ మహిళకు, రాజమహేంద్రవరం ఎస్సీ జనరల్‌కు కేటాయించారు. కాకినాడ, మచిలీపట్నం మేయర్ పదవులు బీసీ మహిళలకు రిజర్వ్ చేయగా, ఏలూరు, అనంతపురం, చిత్తూరు స్థానాలు బీసీ జనరల్‌కు దక్కాయి.

**హాట్ టాపిక్‌గా మారిన జనరల్, అన్‌రిజర్వ్‌డ్ స్థానాలు**

ఈసారి మహిళలకు, సాధారణ అభ్యర్థులకు కూడా కీలక స్థానాలు లభించాయి. జనరల్ మహిళల కోటాలో ఐదు మేయర్ పదవులను కేటాయించారు. విజయనగరం, శ్రీకాకుళం, గుంటూరు, కడప, జీవీఎంసీ మేయర్ పదవులు జనరల్ మహిళలకు రిజర్వ్ అయ్యాయి. మరో నాలుగు కార్పొరేషన్ల మేయర్ పదవులను అన్‌రిజర్వ్‌డ్‌గా ప్రకటించారు. తిరుపతి, విజయవాడ, ఒంగోలు, నెల్లూరు మేయర్ స్థానాలు అన్‌రిజర్వ్‌డ్ జాబితాలో నిలిచాయి. పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ ఈ ఉత్తర్వులు జారీ చేయడంతో ఎన్నికల వాతావరణం వేడెక్కింది.

## తగ్గిన వెండి, పసిడి రేట్లు

బంగారం ధరలు తగ్గుదల నేడు సోమవారం స్పష్టంగా కనిపించింది. బులియన్ మార్కెట్ అంచనాల ప్రకారం పసిడి ప్రియులకు ఇది మంచి పరిణామం. తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో ధరలు అనుకూలంగా మారడంతో కొనుగోళ్లు పెరిగే అవకాశం ఉంది.

**ఎంత తగ్గింది? 22, 24 క్యారెట్ల లేటెస్ట్ రేట్ ఎంత?**

22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధరపై రూ. 400 తగ్గి రూ. 1,38,400 కి చేరింది. 24 క్యారెట్ల స్వచ్ఛమైన 10 గ్రాముల బంగారం ధరపై రూ. 440 క్షీణించి రూ. 1,50,980 కి పడిపోయింది. పసిడి ప్రేమికులకు ఈ క్షీణత కొద్దిగా ఉపశమనం కలిగిస్తోంది.

**కిలో వెండి ధర షాకింగ్ ట్రెండ్?**

ఈరోజు వెండి ధర ఎలాంటి మార్పు లేకుండా స్థిరంగా కొనసాగుతోంది. కేజీ వెండి విలువ రూ. 2,45,000 గా నమోదైంది. మార్కెట్ నిపుణుల విశ్లేషణ ప్రకారం రాబోయే రోజుల్లో ట్రెండ్ ఎలా ఉంటుందో వేచి చూడాల్సిందే.



## జల కాలుష్యంలోనే గోదావరి 'పుష్కరం'

**మొదటి పేజి తరువాయి..**

అంతర్వేది కొవ్వూరు, నరసాపురం ఇత్యాది గోదావరీ నదీ తీర క్షేత్రాలలో ప్రస్తుత రెండు తెలుగు రాష్ట్రాలలోనే కాక, ఆధ్యాత్మిక తీర్థవిధులకు ప్రాధాన్యం ఇచ్చే ప్రభుత్వం కేంద్రం లోనూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ ఉండటం కారణంగా కోట్లాది ఆస్తికులు యావద్భారతం నుంచే కాక దేశ విదేశాల నుంచి తరలివచ్చే అవకాశాలు ఈ పుష్కరాలకు పుష్కలంగా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్లో నెలకొని ఉన్న కూటమి ప్రభుత్వా ధినేతలు, కేంద్రాధిపత్యం కనుసన్నలలో వ్యవహరిస్తున్నారు.

**పది నెలల సమయం మాత్రమే**

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ప్రస్తుతం వ్యవ హారశైలి, పూర్వపు ముఖ్యమంత్రిగా, గత పుష్కరాల అనుభ వానికి తోడుగా రానున్నపుష్కరాలు 'మహాకుంభమేళాస్థాయి లో ఉత్తరాది పెద్దల దృష్టి ఆకట్టుకోవాలనే సన్నాహం ఆరం భమైంది. డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, పుష్క రాలు నిర్వహించే అంశం తానే చూసుకొని మోడీజీ కను సన్నలలో పడటానికి, గోదావరిలో స్వయంగా రాజమండ్రి ప్రాంతంలో పంట్ మీద పయనించి, గోదావరి కాలుష్యం చూసి అవాక్కయ్యారు. పట్టుమని పది నెలల సమయం మాత్రమే ఉంది. రానున్న జూన్ 26 ప్రభుత్వం పుష్కర ఆరంభంగా ప్రకటించింది. దేశమంతటా భక్తజనులు ఉ వ్విళ్లూరుతున్నారు. గోదావరి జలాలు తాగడానికి కాదు. ఔపోసనం పట్టడానికి పనికిరాని పరిస్థితులున్నాయి. ఉప ముఖ్యమంత్రి అత్యుత్సాహం ఉన్నా రాజమండ్రి పుష్కర సన్నాహంలో అతికీలకమైన జలకాలుష్య నివారణ ఆలోచన అటకెక్కింది. పేపర్ మిల్లు కాలుష్యం,



కోటి లింగాల స్మశా నంలో శవాల బూడిద, నగరంలోని మురికిని మోసే నల్లా కాల్వ కాలుష్యం యధేచ్ఛగా గోదావరిలో కలుస్తోంది. ఆనీళ్లే దిగువ ప్రవాహంలో శుద్ధి చేయబడి మంచినీటిగా మునిసి పాలిటీ సరఫరా చేస్తోంది. గోదావరి అంతా, ప్లాస్టిక్ సహిత వ్యర్థాలతో అత్యంత దుర్గంధం, పక్కకు చేతితో తొలగించు కొని రజకులు మాసిన బట్టల మురికి వదుల్చుకొంటున్నారు. అదీ గోదావరిలోకే. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా సమర్థుడైన చంద్రబాబు నాయుడు గతంలో పుష ?కరాలను అతిఘనంగా నిర్వర్తించిన దీక్షాదక్షుడు.

**ఆంధ్రప్రదేశ్కు ప్రకృతి ప్రసాదించిన అద్భుతవరం**

భౌగోళికంగా రాజ మహేంద్ర సాంస్కృతిక, ఆధ్యాత్మిక విశిష్టత గుర్తించినముఖ్య మంత్రి రాజమండ్రి కాదు, ఇక రాజమహేంద్రిగా ఆ మహా నగరాన్ని నామకరణం చేసే గౌరవం స్వయంగా ఇచ్చారు. గోదావరీ పుష్కరాలకు మారుపేరు రాజమండ్రి పుష్కరాలు. కేంద్రంలో పాలనాధిపత్యంలోని మోడీ ప్రభుత్వం రైల్వే, విమాన యానానికి ఇస్తున్న ప్రాధాన్యత ఇంతా అంతా కాదు. ఉత్తర, దక్షిణ భారత అనుసంధానికి, రైల్వే విమాన యానం అతి వేగం, సురక్షితంగా కేంద్రం ఆదాయంతో పాటు అభివృద్ధి సాధిస్తోంది. ఉత్తరాంధ్ర ప్రాంతాలకు గోదా వరీ జలాలతరలింపు సందర్భంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గోదావరీ నదీమతల్లికి, స్వయంగా నేల మీద సాగిలపడి సాష్టాంగ ప్రమాణం చేయడం యావ ద్భారత దేశాన్ని కదలించింది. ఆంధ్రప్రదేశ్ భౌగోళిక స్థితిగ తులలో, గోదావరి పుష్కరాలంటే చట్టుక్కున గుర్తువచ్చేది రాజమహేంద్ర నగరం. ఆ మహానగర సమీపంలోనే ధవళే శ్వరం సమీప బంగాళాఖాతంలో గోదావరి అతి ఉధృత వరద ప్రవాహం ఆ సమయంలో కలుస్తోంది. గోదావరినిత్యం ప్రవహించేది అయినా, వర్షాధారితం, గంగా యమునా ప్రణాళికలు ఇక్కడ పనిచేయకపోవచ్చు. సముద్రతీరప్రాంతం సమీపంలో ఉండటం ఆంధ్రప్రదేశ్కు ప్రకృతి ప్రసాదించిన అద్భుతవరం. కాకినాడ ఉప్పాడ ప్రాంతానికో, ధవళేశ్వరం సముద్ర తీరానికో ప్రత్యేక కాల్వల ద్వారా. లేదా భారీ గొట్టాల ద్వారా వ్యర్థపారిశ్రామిక, నగర, స్మశాన, చాకి రేవుల ఇతరత్రా కాలుష్య జలాలను గోదావరిలోకి వెళ్లకుండా సముద్రజలాలలోకి తరలించే భగీరథ ప్రయత్నం, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులు రానున్న పుష్కర సందర్భాన్ని కేంద్రానికి సమయ విజ్ఞతతో గుర్తు చేసే సదవకాశంగా చేపట్టాలి. వేదంలా ఘోషించే, పవిత్ర గోదావరి సజీవ రమణీయతను 2027 పుష్కర ప్రవేశంలో ఇహ, వరాలుగా ఆరాధ్యనీయం చేసుకోగలమా?

## వెంకటాద్రి యాప్ ప్రారంభించిన చంద్రబాబు నాయుడు

**మొదటి పేజి తరువాయి..**

తగ్గించేందుకు అలిపిరి వద్ద ఉన్న ఎస్వీ జూపార్క్ రహదారి సమీపంలో రూ.2,750 కోట్ల అంచనా వ్యయంతో సమగ్ర యాత్రికుల టౌన్‌షిప్ నిర్మిస్తున్నారు.

వసతి గదులు: రూ.1,332 కోట్లతో 10 అంతస్తుల చొప్పున 4 భారీ బ్లాకుల్లో 2,700 గదులు నిర్మిస్తారు. దీని ద్వారా రోజుకు 16 వేల మందికి వసతి లభిస్తుంది.

అన్నప్రసాద కేంద్రం: రూ.160 కోట్లతో ఒకేసారి 6,000 మంది భోజనం చేసేలా భారీ కేంద్రం ఏర్పాటు కానుంది.

పార్కింగ్ ఌ రవాణా: రూ.311 కోట్లతో 4,500 వాహనాల సామర్థ్యంతో మల్టీ-లెవెల్ పార్కింగ్ సముదాయం, రూ.90 కోట్లతో ఇంటిగ్రేటెడ్ ట్రాన్స్‌పోర్ట్ టెర్మినల్ నిర్మించనున్నారు.

రోడ్ల విస్తరణ మరియు టీటీడీ ఉద్యోగులకు ఉచిత ఇళ్ల స్థలాలు

తిరుపతి నగరంలో పెరిగిన రద్దీని అరికట్టేందుకు రూ.242 ?ట్లతో 20 కిలోమీటర్ల మేర 9 మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ రోడ్లు జాతీయ రహదారులను అనుసంధానించడంతో పాటు తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయానికి వెళ్లే భక్తులకు మార్గాన్ని సుగమం చేస్తాయి. అదేవిధంగా టీటీడీలో సేవలందిస్తున్న 5,192 మంది ఉద్యోగుల సంక్షేమం కోసం 418 ఎకరాల్లో ఇళ్ల స్థలాల లేఔట్‌ను సిద్ధం చేస్తున్నారు. ఈ లేఔట్లలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు వంటి అంతర్గత సౌకర్యాల కల్పనకు రూ.230 కోట్లు కేటాయించారు.

**పర్యావరణం, సాంకేతికత కలయికగా తిరుపతి అభివృద్ధి -- సీఎం స్పష్టీకరణ**

తిరుమల కొండపై ఉండే పవిత్రమైన వాతావరణాన్ని తిరుపతి నగరంలోనూ నెలకొల్పాలని అధికారులకు సీఎం సూచించారు. తిరుపతిని కేవలం ఆధ్యాత్మిక కేంద్రంగానే కాకుండా విద్య, ఉపాధి, పర్యావరణ పరిరక్షణ, సాంకేతికత కలగలిసిన సమగ్ర నగరంగా అభివృద్ధి చేయాలన్నారు. నగరంలోని చెరువుల సుందరీకరణతో పాటు 'వృక్షో గోవింద' పేరుతో విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. భవిష్యత్తులో తిరుపతి నగరాన్ని డెస్టినేషన్ వెడ్డింగ్స్‌కు, అంతర్జాతీయ స్థాయి సదస్సులకు వేదికగా తీర్చిదిద్దాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో ఎం.రవిచంద్ర మరియు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## నేపాల్ వరదలు.. చిక్కుకుపోయిన 150 మంది టూరిస్టులు

**మొదటి పేజి తరువాయి..**

ఉధృతికి మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతినడంతో అనేక ప్రాంతాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయి, అక్కడి ప్రజల జీవనం తీవ్రంగా అస్తవ్యస్తమైంది

**చిక్కుకుపోయిన 150 మంది విదేశీ టూరిస్టులు: హెలికాప్టర్ల ద్వారా సహాయక చర్యలు**

ప్రసిద్ధ పర్యాటక ప్రాంతమైన మానస్లు ట్రెక్కింగ్ మార్గాల్లో వేలాడే వంతెనలు, దారులు వరద నీటిలో కొట్టుకుపోవడంతో 150 మందికి పైగా విదేశీ టూరిస్టులు వివిధ ప్రాంతాల్లో చిక్కుకుపోయారు. ప్రస్తుతం వీరంతా జగత్, లోక్పా, కంపూర్ తదితర సుదూర గ్రామాల్లో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. రోడ్డు మార్గాలు పూర్తిగా ధ్వంసమవ్వడంతో, చిక్కుకుపోయిన పర్యాటకులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు నేపాల్ ప్రభుత్వం హెలికాప్టర్ల ద్వారా అత్యవసర సహాయక మరియు సహాయ రక్షణ చర్యలను వేగవంతం చేసింది.

## ఆర్థిక శాస్త్రంలో ఇద్దరికి నోబెల్

**మొదటి పేజి తరువాయి..**

ప్రైజ్ ఇన్ ఎకనామిక్ సైన్సెస్ ఇన్ మెమరీ ఆఫ్ ఆల్ఫ్రెడ్ నోబెల్. స్వీడన్ కేంద్ర బ్యాంకు 1968లో ఈ పురస్కారాన్ని ఏర్పాటు చేసింది. తొలి విజేతలను 1969లో ప్రకటించారు. ఆల్ఫ్రెడ్ నోబెల్ తన వీలునామాలో పేర్కొన్న అసలు ఐదు నోబెల్ బహుమతుల్లో ఇది భాగం కాదు. అయినప్పటికీ, ఇతర నోబెల్ పురస్కారాలతో పాటు దీనిని కూడా ప్రతి సంవత్సరం ప్రదానం చేస్తారు. మొత్తంగా, రాబర్ట్ ఈ. హాల్, మైఖేల్ వుడ్‌ఫోర్డ్‌ల పరిశోధనలకు లభించిన ఈ గుర్తింపు ఆధునిక ఆర్థిక వ్యవస్థను అర్థం చేసుకోవడంలో సూక్ష్మ ఆర్థిక నిర్ణయాలు ఎంత కీలకమో తెలియజేస్తోంది.

## తెలుగు రాష్ట్రాల్లో ఎల్లుండి నుంచే దసరా సెలవులు.. ఎన్ని రోజులు అంటే?




తెలుగు రాష్ట్రాల్లోని పాఠశాలలు, విద్యాసంస్థలకు దసరా సెలవుల షెడ్యూల్‌ను సంబంధిత విద్యాశాఖలు అధికారికంగా ప్రకటించాయి. విద్యాసంస్థలకు దసరా పండుగ సెలవుల సమయాన్ని కేటాయిస్తూ, సెలవుల తర్వాత పాఠశాలల పునఃప్రారంభ తేదీలను స్పష్టం చేశారు. తెలంగాణలో పాఠశాలలు, జూనియర్ కళాశాలల సెలవుల వివరాలు

తెలంగాణ విద్యాశాఖ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం, రాష్ట్రంలోని పాఠశాలలకు అక్టోబర్ 10 నుండి 22 వరకు (మొత్తం 13 రోజులు) దసరా సెలవులు అమల్లో ఉంటాయి. సెలవుల అనంతరం అక్టోబర్ 23న పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతాయి.

అలాగే, రాష్ట్రంలోని జూనియర్ కళాశాలలకు అక్టోబర్ 10 నుండి 21 వరకు సెలవులు ప్రకటించారు. ఇంటర్మీడియట్ కళాశాలలు అక్టోబర్ 22న పునఃప్రారంభం కానున్నాయి.

**ఆంధ్రప్రదేశ్‌లో దసరా సెలవుల షెడ్యూల్**

ఆంధ్రప్రదేశ్‌లోని పాఠశాలలకు అకడమిక్ క్యాలెండర్ ప్రకారం అక్టోబర్ 12 నుండి 21 వరకు దసరా సెలవులు నిర్ణయించారు. అయితే, అక్టోబర్ 10 (రెండో శనివారం), అక్టోబర్ 11 (ఆదివారం) వారాంతపు సెలవులు కావడంతో విద్యార్థులకు అక్టోబర్ 10 నుంచే వరుసగా సెలవులు ప్రారంభమవుతాయి. ఆంధ్రప్రదేశ్‌లో పాఠశాలలు అక్టోబర్ 22న తిరిగి ప్రారంభం కానున్నాయి.

దసరా సెలవుల సమయంలో ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ విద్యాసంస్థలు ఎలాంటి ప్రత్యేక తరగతులు (రాజావమెుఖ్రీ జశ్రీఖంవం) లేదా అదనపు బోధన కార్యక్రమాలు నిర్వహించరాదని విద్యాశాఖ అధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించే విద్యాసంస్థలపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. విద్యార్థులు పండుగను కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకోవాలని సూచించారు.

## నిరసన వేదిక గుర్తింపు రద్దుపై అభిజీత్ దిప్కే సంచలన వ్యాఖ్యలు

**మొదటి పేజి తరువాయి..**

ఈ రోజు జంతర్ మంతర్‌కు ఉన్న 'నిరసన ప్రదేశం' హోదాను ప్రధాని మోదీ రద్దు చేశారని, రేపు ఆయన ప్రజాస్వామ్యాన్నే రద్దు చేస్తారని మరో పోస్ట్‌లో మండిపడ్డారు. 'ఆ నియంతకు అసలు సమస్య నిరసన ప్రదేశం కాదు. ప్రజలు నిరసన తెలపడం అనే భావనే ఆయనకు సమస్య' అని విమర్శించారు. కాగా, జంతర్ మంతర్‌ను నిరసనలకు నిర్దేశిత ప్రదేశంగా గుర్తించే హోదాను రద్దు చేస్తూ ఢిల్లీ పోలీస్ కమిషనర్ అనురాగ్ కుమార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. 'కమిటీ సిఫార్సుల ఆధారంగా, నిరసన వేదికగా జంతర్ మంతర్‌కు ఉన్న గుర్తింపును రద్దు చేశారు. నిరసనలు లేదా ప్రదర్శనలు నిర్వహించడానికి రామ్‌లీలా మైదానం, బురారీ మైదానం, సీబీడీ మైదానం అనే మూడు కొత్త ప్రదేశాలను నిర్దేశించారు' అని ఆ ఉత్తర్వులో పేర్కొన్నారు. ఈ మూడు కొత్త ప్రదేశాలలో నిరసనలు నిర్వహించడానికి సంబంధించిన ప్రామాణిక కార్యనిర్వహణ విధానాలను వేర్వేరుగా జారీ చేస్తామని ఢిల్లీ పోలీసులు తెలిపారు.

నిరసనలను ఉధృతం చేశాయి

మరోవైపు ఓటరు జాబితాల ప్రత్యేక సవరణ (సర్) వివాదంపై ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ప్రధాన ప్రతిపక్షాలతో పాటు కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నిరసనలను ఉధృతం చేశాయి. దీంతో గత రెండు రోజులుగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. అక్కడకు చేరుకుంటున్న నిరసకారులను ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేస్తున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఇప్పటి వరకు నిరసనలకు వేదికగా ఉన్న జంతర్ మంతర్‌కు ఆ గుర్తింపును రద్దు చేయడం ప్రాధాన్యత సంతరించుకున్నది.

మంగళవారం,
అక్టోబర్ 13 2026
newsnedu.com
న్యూస్ నేడు

## ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య

**ఆరు నెలల క్రితమే జరిగిన వివాహం**



**మంత్రాలయం న్యూస్ నేడు :** - నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయం రామచంద్ర నగర్ కు చెందిన యువకుడు ఫ్యాన్ కు ఉరి వేసు సుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం చోటు చేసుకుంది. హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు తెలిపిన వివరాలు మేరకు రామచంద్ర నగర్ కు చెందిన గణేకంటి సున్నం గురు రాజ్ (26) గత మూడు నెలలుగా తీవ్ర కడుపునొప్పితో బాధపడుతున్నాడు. ఎంతమంది వైద్యులతో చికిత్స చేయించుకున్న నయం కాక పోవడం తో భాధను తట్టుకోలేక జీవితంపై విరక్తి చెంది రాఘవేంద్రపురం లో ఉన్న తన కొత్త గృహం లో ఆదివారం రాత్రి ఫ్యానుకు చీరతో ఉరి వేసుకుని మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి గత ఆరు నెలల క్రితమే వివాహం జరిగింది. భార్య కడుబాయి మధులత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## గాయత్రీ దేవి అలంకరణలో వాసవి మాత



**మంత్రాలయం న్యూస్ నేడు :** దేవి రన్నవరాత్రోతలను పురస్కరించుకొని మంత్రాలయంలోని ఆర్యవైశ్య సేవ సంఘం ఆధ్వర్యంలో వాసవి కళ్యాణ మండపంలో రెండవ రోజు వాసవి మాత గాయత్రి దేవి అలంకరణలో సోమవారం భక్తులకు దర్శనమిచ్చారు. ముందుగా వాసవి మాతను గాయత్రీ దేవిగా అలంకరణ చేసి , ప్రత్యేక పూజలు చేసి , దీప దూప నైవేద్యాలను సమర్పించి మంగళహారతి ఇచ్చారు. భక్తులు గాయత్రీ దేవి దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ వేడుకల్లో ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఉన్నారు.

## ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యం

- **నిత్య ప్రజా దర్బార్‌లో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్**
- **స్వయం ఉపాధి నిమిత్తం ఎమ్మెల్యే చింతమనేని కుట్టు మిషన్ పంపిణీ**
- **దుగ్గిరాల క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీల స్వీకరణ**
- **ప్రతి దరఖాస్తును స్వయంగా పరిశీలించి తక్షణ పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు**



**ఏలూరుజిల్లా ప్రతినిధి,న్యూస్ నేడు:** ప్రజల కష్టాలను నేరుగా తెలుసుకుని, ప్రభుత్వ యంత్రాంగం ద్వారా వాటికి తక్షణ పరిష్కారం చూపడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ స్పష్టం చేశారు. అదివారం దుగ్గిరాలలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిత్య ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు.పి4 లో భాగంగా అప్పనవీడు జనసేన వీర మహిళ తాజా మాజీ జడ్ పి హెచ్ స్.ఎస్ యం సి చైర్ పర్సన్ మోగంటి లక్ష్మీ దుర్గా కి కుట్టు మిషన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి తరలివచ్చిన వృద్ధులు, మహిళలు, రైతులు, సామాన్య ప్రజలు తమ సమస్యలు, వినతులను ఎమ్మెల్యే గారికి స్వయంగా విన్నవించుకున్నారు.వచ్చిన ప్రతి ఒక్కరి అర్జీని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ స్వయంగా పరిశీలించి, వారి సమస్యలను శ్రద్ధగా విన్నారు. రెవెన్యూ, పంచాయతీరాజ్, వ్యవసాయ, వైద్య ఆరోగ్య తదితర శాఖలకు సంబంధించిన సమస్యలపై సంబంధిత అధికారులతో అక్కడికక్కడే ఫోన్లలో మాట్లాడి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి నిబంధనల ప్రకారం వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. పేదలకు వైద్య సహాయం, పింఛన్లు, గ్రామీణ మౌలిక వసతులు, భూ సమస్యలకు సంబంధించిన అంశాలపై సత్వరమే చర్యలు తీసుకోవాలని సూచించారు.

## ఫార్ములా ఈ-రేస్ కేసు..నాంపల్లి కోర్టులో కేటీఆర్ డిశ్చార్జ్ పిటిషన్

**మొదటి పేజి తరువాయి..**

చేశారు.

**నగర ప్రతిష్ట కోసమే రేసు నిర్వహణ -- న్యాయవాదుల స్పష్టత**

హైదరాబాద్ నగరాన్ని గ్లోబల్ మ్యాప్‌పై నిలబెట్టేందుకు, నగర ప్రతిష్టను మరింత పెంచే లక్ష్యంతోనే ఫార్ములా ఈ-రేసును నిర్వహించామని కేటీఆర్ తరపు లీగల్ టీమ్ కోర్టు దృష్టికి తీసుకెళ్లింది. ఈ ఈవెంట్ నిర్వహణలో ఎలాంటి ఆర్థిక అక్రమాలు గానీ, నిధుల మళ్లింపు గానీ జరగలేదని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా కేటీఆర్ వ్యక్తిగతంగా ఎలాంటి లబ్ధి పొందలేదని న్యాయవాదులు వాదనలు వినిపించారు.

**ప్రాథమిక ఆధారాలు లేవు -- రాజకీయ కక్షసాధింపు చర్యగా ఆరోపణ**

తగిన ప్రాథమిక ఆధారాలు మరియు దర్యాప్తు ఆధారాలు లేకుండానే ఏసీబీ తనను ఏ1 నిందితుడిగా పేర్కొందని కేటీఆర్ పిటిషన్‌లో పేర్కొన్నారు. కేవలం రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగానే ఈ కేసును తనపై మోపారని ఆరోపించారు. కోర్టు తగిన పరిశీలన జరిపి, ఈ అక్రమ కేసు నుంచి తక్షణమే తనను విముక్తి (డిశ్చార్జ్) చేయాలని ఆయన న్యాయస్థానాన్ని అభ్యర్థించారు.




## వయసుతో సంబంధం లేకుండా వేధిస్తున్న కీళ్ల సమస్యలు!

- **మారుతున్న జీవనశైలి, అధిక బరువు, శారీరక శ్రమ లేకపోవడం ప్రధాన కారణాలు**
- **అంతర్జాతీయ ఆర్థరైటిస్ దినోత్సవం సందర్భంగా కిమ్స్ కొంపల్లిలో ఉచిత ఆర్థోపెడిక్ వైద్య సంప్రదింపులు**
- **40 ఏళ్లు పైబడిన తొలి 100 మందికి ఉచిత కన్సల్టేషన్.. గతంలో శస్త్రచికిత్స చేయించుకున్న వారికీ ఉచిత సంప్రదింపులు**



**హైదరాబాద్, న్యూస్ నేడు :** కీళ్ల సమస్యలు వయసు పెరిగిన తర్వాతే వస్తాయనుకోవడం పొరపాటని కిమ్స్ హాస్పిటల్స్ కొంపల్లి ఆర్థోపెడిక్ విభాగం వైద్యులు తెలిపారు. మారుతున్న జీవనశైలి, అధిక బరువు, శారీరక శ్రమ తగ్గడం, వ్యాయామం లేకపోవడం వంటి కారణాలతో చిన్న వయసులోనూ కీళ్ల నొప్పుల సమస్యలు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రారంభ దశలోనే సమస్యను గుర్తించి తగిన చికిత్స తీసుకోవడం ద్వారా నొప్పి తీవ్రత పెరగకుండా, రోజువారీ పనులకు ఆటంకం కలగకుండా జాగ్రత్తపడవచ్చని సూచించారు.అంతర్జాతీయ ఆర్థరైటిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని కిమ్స్ హాస్పిటల్స్ కొంపల్లి ఆధ్వర్యంలో 40 ఏళ్లు పైబడిన వారికి ఉచిత ఆర్థోపెడిక్ వైద్య సంప్రదింపుల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తొలి 100 మంది అర్హులైన రోగులకు ఉచిత కన్సల్టేషన్ అందించడంతో పాటు, గతంలో శస్త్రచికిత్స చేయించుకున్నవారికి కూడా ఉచిత వైద్య సంప్రదింపులు కల్పించారు. కీళ్ల ఆరోగ్యంపై అవగాహన పెంచడం, సమస్యలను ముందుగానే గుర్తించేలా ప్రజలను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని వైద్యులు తెలిపారు.ఈ సందర్భంగా కిమ్స్ హాస్పిటల్స్ కొంపల్లి కన్సల్టెంట్ ఆర్థోపెడిక్, స్పోర్ట్స్ సర్జన్లు డా. సాయి ఫణి చంద్ర, డా. డి. హరిప్రకాష్, డా. చైతన్య కిషోర్, డా. రోషన్ కుమార్ జైస్వాల్, మాట్లాడుతూ.. ప్రస్తుతం చాలామంది ఎక్కువసేపు కూర్చుని పనిచేయడం, నడకకు సమయం కేటాయించకపోవడం, శరీర బరువు పెరగడం వంటి అలవాట్లకు లోనవుతున్నారని చెప్పారు. వీటివల్ల మోకాళ్లు, తుంటి, భుజాలు వంటి కీళ్లపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉందన్నారు. వయసుతో వచ్చే కీళ్ల అరుగుదలతో పాటు, క్రీడల్లో గాయాలు, పాత గాయాలు, కొన్ని రకాల ఇన్‌ఫ్లమేటరీ ఆర్థరైటిస్ సమస్యలు కూడా కీళ్ల నొప్పులకు కారణమవుతాయని వివరించారు.ప్రారంభంలో స్వల్పంగా కనిపించే కీళ్ల నొప్పి క్రమంగా పెరగవచ్చు. కొందరిలో కీళ్ల వాపు, బిగుతు, కదలికల్లో ఇబ్బంది, మెట్లు ఎక్కడం, కింద కూర్చోవడం, నడవడం వంటి పనులు చేయడంలో సమస్యలు ఎదురవుతాయి. ఉదయం నిద్రలేచినప్పుడు కీళ్లు బిగుసుకుపోవడం, నడిచేటప్పుడు నొప్పి రావడం, కీళ్ల కదలికలు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని సూచించారు.కీళ్ల నొప్పులన్నీ ఒకే రకమైన సమస్య వల్ల రావని, కారణాన్ని బట్టి చికిత్స మారుతుందని వైద్యులు స్పష్టం చేశారు. అవసరాన్ని బట్టి వైద్య పరీక్షలు, ఎక్స్‌రే లేదా ఇతర పరీక్షల ద్వారా సమస్యను నిర్ధారిస్తారు. ప్రతి కీళ్ల నొప్పికీ శస్త్రచికిత్స అవసరం ఉండదని, చాలా సందర్భాల్లో మందులు, ఫిజియోథెరపీ, తగిన వ్యాయామాలు, బరువు నియంత్రణతో ఉపశమనం పొందవచ్చని తెలిపారు. సమస్య తీవ్రత, కీళ్ల దెబ్బతిన్న స్థాయిని బట్టి ఇతర చికిత్సా విధానాలను పరిశీలిస్తారని పేర్కొన్నారు.కీళ్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే శరీర బరువును నియంత్రణలో ఉంచుకోవాలి. ప్రతిరోజూ శరీరానికి తగిన నడక, వ్యాయామం చేయాలి. కండరాలను బలోపేతం చేసే వ్యాయామాలను నిపుణుల సూచనలతో పాటించాలి. ఎక్కువసేపు ఒకే భంగిమలో ఉండకుండా మధ్యమధ్యలో కదలాలి. పోషక విలువలున్న సమతుల ఆహారం తీసుకోవడంతో పాటు తగిన విశ్రాంతి పొందాలి. నొప్పి ఉన్నప్పుడు సొంతంగా మందులు వాడటం, వైద్యుల సలహా లేకుండా వ్యాయామాలు చేయడం మానుకోవాలని సూచించారు.

## మానసిక రుగ్మతలపై అవగాహన పెంచుకోండి..

- **ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డా. రమేష్ బాబు**
- **అక్టోబరు 10న ప్రపంపచ మానసిక ఆరోగ్య దినోత్సవం..**



**కర్నూలు హాస్పిటల్, న్యూస్ నేడు:** మానసిక వ్యాధులపై అవగాహన పెంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు మానస క్లినిక్ అధినేత , ప్రముఖ సైకియాట్రిస్టు డా. రమేష్ బాబు. అక్టోబరు 10న ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆయన ఛాంబరులో విలేకరులతో మాట్లాడారు. మానసిక ఆరోగ్య సమస్యలపై అపోహాలు తొలగించడం, , మానసిక అనారోగ్యంతో బాధ పడుతున్న వారి అనుభవాలకు విలువనిచ్చి.. వారికి తగిన మద్దతు ఇవ్వడం ఈ ఏడాది థీమ్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. అత్యాధునిక సాంకేతిక యుగంలో కూడా మానసిక వ్యాధిగ్రస్తులపై వివక్ష చూపడం భావ్యం కాదన్నారు. ఈ డిజిటల్ యుగము లో విపరీతంగా పెరుగుతున్న ఆల్కహాలు ఢ సెల్ ఫోన్ బానిసత్వము తద్వారా కలిగే మానసిక వ్యాధులు, లైంగిక సమస్యలు , హత్యాచారాలు, ఆత్మహత్యలు, భయాందోళనలు, డిప్రెషన్, సైకోసిస్ మొదలగు పలురకాలైన రుగ్మతల ప్రారంభ దశ లక్షణాలు, వాటి నివారణోపాయల గురించి సామాన్య పౌరుల యందు అవగాహన పెంపొందించవలసిన ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. ముఖ్యంగా మనకు అందుబాటులో గల సురక్షితమైన ఔషధాలు, కౌన్సిలింగ్ పద్దతులు, అయస్కాంత్ చికిత్స తదితర వాటి గురించి తెలియజేస్తూ... వాటిలోని అపోహాలను తొలగించడమే మానసిక వైద్యులు ప్రథమ లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు.

# తిరుమల కొండ కిందే వసతి టికెట్లు



:తిరుమలకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తిరుమల కొండపై రద్దీ తగ్గించే ఉద్దేశంతో అలిపిరి వద్ద ప్రతిష్టాత్మకమైన అలిపిరి సమగ్ర యాత్రికుల పట్టణం నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరిగింది. తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలో 3222 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. అమరావతి నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వర్చువల్ విధానంలో ఈ పనులకు శంకుస్థాపన చేశారు. భక్తులకు వసతి, టికెట్లు, రవాణా సేవలు అన్నీ ఒకే చోట దక్కేలా ఈ ప్రాజెక్టును రూపకల్పన చేశారు. కొండపైకి వెళ్లే భక్తులకు కింది ప్రాంతంలోనే అన్ని సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. 9 మాస్టర్ ప్లాన్ రోడ్లతో పాటు 1332 కోట్ల రూపాయలతో వసతి సముదాయాల నిర్మాణం చేపడుతున్నారు.

**ఒక్కసారిగా వేలాది మందికి వసతి దక్కేలా భారీ మాస్టర్ ప్లాన్**

ఈ టౌన్‌షిప్‌లో భక్తుల సౌకర్యార్థం భారీ వసతి కేంద్రాలు నిర్మిస్తున్నారు. 4 బ్లాకుల్లో మొత్తం 2700 గదులను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ కొత్త గదుల ద్వారా ప్రతిరోజూ 15000 మంది భక్తులు ప్రశాంతంగా విశ్రాంతి తీసుకునే అవకాశం లభిస్తుంది. 486 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న 4 పిలిగ్రిమ్ ఎమినిటీస్ కాంప్లెక్సలలో ఒకేసారి 16000 మంది భక్తులకు స్నానం, విశ్రాంతి సౌకర్యాలు అందుతాయి. భక్తుల ఆకలి తీర్చేందుకు 160 కోట్ల రూపాయల వ్యయంతో భారీ అన్నప్రసాద కేంద్రం ఏర్పాటు చేస్తున్నారు. ఒకే సమయంలో 6000 మంది భక్తులు ప్రసాదం స్వీకరించేలా దీనిని డిజైన్ చేశారు. ప్రయాణికుల రద్దీ నియంత్రణకు 311 కోట్ల రూపాయల అంచనాతో 4500 వాహనాలు నిలిపే మల్టీ లెవల్ పార్కింగ్ అందుబాటులోకి వస్తుంది.

**టీటీడీ ఉద్యోగుల సొంతింటి కల నెరవేరే తీపి కబురు**

రవాణా సౌలభ్యం కోసం 90 కోట్ల రూపాయలతో 30 బస్ బేలు ఉండే ట్రాన్స్‌పోర్ట్ టెర్మినల్ ఏర్పాటు చేస్తున్నారు. అత్యవసర వైద్య సేవలు, డిజిటల్ సమాచార కేంద్రం, ఆధునిక భద్రతా వ్యవస్థలు ఇక్కడ ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. మరోవైపు టీటీడీ సిబ్బంది సొంతింటి కల నెరవేర్చేందుకు 418 ఎకరాల్లో 2 దశల్లో 5192 మంది ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తున్నారు. ఈ నివాస లేఅవుట్‌లో రోడ్లు, మౌలిక వసతుల కోసం 230 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. ఈ సమగ్ర అభివృద్ధి పనుల ద్వారా తిరుమల యాత్ర మరింత సులభంగా మారుతుంది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల సదుపాయాలు నేరుగా అందుతాయి.

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మానసిక ఆరోగ్య పై అవగాహన



**కర్నూలు, న్యూస్ నేడు:** ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కర్నూలు సైకియాట్రిస్ట్ అసోసియేషన్, లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూలు మెల్విన్ జోన్స్,జిల్లా న్యాయసేవాధికారిక సంస్థ, అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ జిల్లా 117 సంయుక్త ఆధ్వర్యంలో లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ అధ్యక్షతన మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమం, పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కర్నూలు జిల్లా మానసిక వైద్యుల అసోసియేషన్ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ చైతన్య కుమార్ నెల్లెల, ఆశా కిరణ్ ఆసుపత్రి మానసిక వైద్య నిపుణులు డాక్టర్ కె. సుహృత్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ చైతన్య కుమార్ నెల్లెల మాట్లాడుతూ మానసిక ఆరోగ్యం ప్రతి ఒక్కరి జీవితంలో ఎంతో ముఖ్యమని, మానసిక సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన వైద్య సలహాలు, చికిత్స పొందాలని సూచించారు. డాక్టర్ కె. సుహృత్ రెడ్డి మాట్లాడుతూ మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న వారిని ప్రేమతో, గౌరవంతో చూడాలని, వారిపట్ల వివక్ష చూపకుండా కుటుంబ సభ్యులు, సమాజం అండగా నిలవాలని పేర్కొన్నారు. అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ జిల్లా గవర్నర్ లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు ప్రజల్లో చైతన్యం పెంపొందిస్తాయని, సేవాభావంతో సంస్థలు కలిసి పనిచేయడం ద్వారా సమాజానికి మరింత మేలు చేయవచ్చని తెలిపారు.విశ్రాంత డిప్యూటీ కలెక్టర్, లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూలు మెల్విన్ జోన్స్ ఉపాధ్యక్షులు లయన్ గుర్రం త్రినాథ్ కుమార్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాల ద్వారా నిరుపేదలు, అనాథలు, మానసిక సమస్యలతో బాధపడుతున్న వారికి సహాయం అందించడం సామాజిక బాధ్యత అని అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూలు మెల్విన్ జోన్స్ ఉపాధ్యక్షులు లయన్ కేడీజే బాబు మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అనే భావనతో అవసరమైన వారికి నిరంతరం సేవలు అందిస్తామని పేర్కొన్నారు. పుల్లారెడ్డి మానసిక దివ్యంగుల సేవా కేంద్రం ఇన్‌చార్జి నాగమణి మాట్లాడుతూ కేంద్రంలోని వారికి ఆప్యాయత, పోషకాహారం, మానసిక మద్దతు అందించడం ఎంతో అవసరమని, ఇటువంటి కార్యక్రమాలు వారిలో ఆనందాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. అనంతరం కేంద్రంలోని వారికి పండ్లు పంపిణీ చేసి, వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని నిర్వాహకులు సూచించారు. కార్యక్రమంలో వైద్యులు, లయన్స్ క్లబ్ సభ్యులు, అలయన్స్ క్లబ్ ప్రతినిధులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

--------

# ప్రపంచ ఆర్థరైటిస్ దినోత్సవం సందర్భంగా మెడికవర్ హాస్పిటల్స్ లో అవగాహన



**కర్నూలు, న్యూస్ నేడు:** ప్రపంచ ఆర్థరైటిస్ దినోత్సవం సందర్భంగా మెడికవర్ హాస్పిటల్స్, కర్నూలులో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రుమటాలజిస్ట్ డా. సృజన పాల్గొని ఆర్థరైటిస్ సమస్యలు, వాటి లక్షణాలు, చికిత్సా విధానాలపై అవగాహన కల్పించారు. ఆసుపత్రి సిబ్బంది, రోగులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 12న ప్రపంచ ఆర్థరైటిస్ దినోత్సవాన్ని నిర్వహిస్తారు. కీళ్ల నొప్పులు, వాపు, కీళ్లు బిగుసుకుపోవడం వంటి సమస్యలపై ప్రజల్లో అవగాహన పెంచడం, వ్యాధి లక్షణాలను ముందుగానే గుర్తించి సకాలంలో వైద్య సలహా తీసుకునేలా ప్రోత్సహించడం ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశం.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ, ఆర్థరైటిస్ సమస్యను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చికిత్స పొందడం ముఖ్యమని తెలిపారు. కీళ్ల నొప్పులు, వాపు, ఉదయం నిద్రలేచినప్పుడు కీళ్లు బిగుసుకుపోవడం, నడవడంలో ఇబ్బందులు వంటి లక్షణాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించాలని సూచించారు. రోగి ఆరోగ్య పరిస్థితి, వ్యాధి తీవ్రతను బట్టి చికిత్స విధానం మారుతుందని, వైద్యుల సూచనలను పాటించాలని వివరించారు.కార్యక్రమంలో భాగంగా రోగులు వైద్యులను నేరుగా కలిసి ఆర్థరైటిస్‌కు సంబంధించిన తమ సందేహాలను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు వారి ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ, కీళ్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యాయామం, ఆరోగ్యకరమైన జీవనశైలి ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం డా. గణేష్ కుమార్ రెడ్డి, డా. మంజునాథ్‌లతో కలిసి కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం అవగాహనతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణంలో కొనసాగింది.ఈ సందర్భంగా మెడికవర్ హాస్పిటల్స్, కర్నూలు హెడ్ మహేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ.. "ఆరోగ్య సమస్యలపై సరైన అవగాహన కలిగి ఉండటం, అవసరమైన సమయంలో వైద్య సలహా తీసుకోవడం చాలా ముఖ్యం. ముఖ్యంగా ఆర్థరైటిస్ వంటి కీళ్ల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స పొందాలి. రోగులు తమ సందేహాలను నేరుగా వైద్యులను అడిగి తెలుసుకునేలా ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం సంతోషకరం. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు, ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు మెడికవర్ హాస్పిటల్స్ నిరంతరం కృషి చేస్తుంది" అని తెలిపారు.

## జి. పుల్లయ్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో ఎన్‌సిసి ఎంపిక




**కర్నూలు, న్యూస్ నేడు:** కర్నూలులోని జి. పుల్లయ్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో ఎన్‌సిసి ఎంపిక కార్యక్రమం నిర్వహించారు. కర్నూలులోని జి. పుల్లయ్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (జిపిసిఇటి) యొక్క ఎన్‌సిసి విభాగం, తమ ఎన్‌సిసి ప్రవేశ ఎంపిక కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహంతో మరియు క్రమశిక్షణతో విజయవంతంగా నిర్వహించింది. సుబేదార్ మేజర్ మరియు బెటాలియన్ హవల్దార్ మేజర్‌తో సహా 28(ఎ) అక్టోబర్? 8న బెటాలియన్ అధికారుల సమక్షంలో నిర్వహించిన ఈ ఎంపిక ప్రక్రియలో బాలురు, బాలికలతో సహా విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. అసోసియేట్ ఎన్‌సిసి అధికారి లెఫ్టినెంట్ ఎం. మధుశేఖర్ సమన్వయంతో జరిగిన ఈ కార్యక్రమంలో, కఠినమైన శారీరక మరియు క్రమశిక్షణా మూల్యాంకనాల అనంతరం 15 మంది బాలురు, 7 మంది బాలికలు ప్రతిభావంతులైన విద్యార్థులు కొత్త ఎన్‌సిసి క్యాడెట్‌లుగా ఎంపికయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్? డాక్టర్? సి.శ్రీనివాసరావు, డీన్? (అడ్మినిస్ట్రేషన్?) డాక్టర్? గిరిధర్? డీన్? (విద్యార్థి వ్యవహారాలు) ప్రొ. జి. శశి కుమార్? యాజమాన్యం మరియు అధ్యాపక బృందం కొత్తగా నియమితులైన క్యాడెట్‌లకు అభినందనలు తెలియజేస్తూ దేశ సేవలో వారు విజయం సాధించాలని ఆకాంక్షించారు.

## ఆత్మవిశ్వాసంతో సాధన చేసి రాణించండి



**కర్నూలు, న్యూస్ నేడు:** క్రీడాకారులు ఆత్మవిశ్వాసంతో కటోర సాధన చేసి తాము ఎంచుకున్న క్రీడల్లో రాణించాలని రాష్ట్ర డ్రాగన్ బోట్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు నాగేశ్వరబాబు వ్యాఖ్యానించారు. సోమవారం రాష్ట్ర డ్రాగన్ బోట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సీనియర్,జూనియర్, సబ్ జూనియర్ ఎంపిక పోటీలను ఆయన క్రీడాకారులను పరిచయం చేసుకుని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నాగేశ్వరబాబు మాట్లాడుతూ క్రమం తప్పకుండా క్రీడాకారులు సాధన చేస్తే ఏదైనా సాధించవచ్చు అని అన్నారు.ఎంపికైన క్రీడాకారులు డ్రాగన్ బోట్ ఇండియా అండ్ ట్రెడిషనల్ స్పోర్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 18 నుంచి 20 వరకు ఢిల్లీలో జరగబోయే 13 వ జాతీయస్థాయి డ్రాగన్ బోట్ ఛాంపియన్షిప్ పోటీలకు రాష్ట్ర జట్టు తరఫున ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘం కార్యదర్శి అవినాష్ శెట్టి, వ్యాయామ ఉపాధ్యాయులు దాస్, ప్రకాష్,ఈ ఎంపిక పోటీలకు చిత్తూరు, అనంతపూర్,కర్నూలు, నంద్యాల జిల్లాల నుంచి సుమారు 50 మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారు.

## హొళగుంద మండల విద్యాశాఖ కార్యాలయానికి కొత్త కళ

**పునరుద్ధరించిన కార్యాలయం ప్రారంభం.. ఆవరణలో మొక్కల నాటకం**



**హొళగుంద న్యూస్ నేడు:** కర్నూలు జిల్లా హొళగుంద మండల విద్యాశాఖ అధికారి కార్యాలయానికి మరమ్మతులు చేపట్టి, పనులు పూర్తయిన అనంతరం నూతనంగా తీర్చిదిద్దిన కార్యాలయాన్ని సోమవారం పునఃప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-1 సుధారాణి, ఎంఈఓ-2 కబీర్ సాబ్, మండల విద్యాశాఖ అధికారులు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు, ఎంఆర్‌సీ సిబ్బంది, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో మండల విద్యాశాఖ అధికారులు, ఎంఆర్‌సీ సిబ్బంది, ఉపాధ్యాయుల చేతుల మీదుగా మొక్కలు నాటారు. కార్యాలయ పునరుద్ధరణ పట్ల సంతోషం వ్యక్తం చేసిన అధికారులు, విద్యాశాఖకు సంబంధించిన పరిపాలనా కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు నూతన కార్యాలయం ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యాలయ పరిసరాల్లో పచ్చదనాన్ని పెంపొందించేందుకు మొక్కలు నాటడం మంచి పరిణామమని పేర్కొన్నారు

## హొళగుందలో పల్లె పండుగ కార్యక్రమం

- గ్రామీణ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట
- పల్లెల అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధి.. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం
- వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు కార్యక్రమం



**హొళగుంద న్యూస్ నేడు:** కూటమి ప్రభుత్వం చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు ప్రాధాన్యత కల్పిస్తూ, గ్రామాల రూపురేఖలను మార్చేందుకు కృషి చేస్తోంది. ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు హొళగుంద గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలు, రహదారులు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత కల్పిస్తున్నారు. గ్రామీణ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడం, గ్రామాల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నాయకులు పేర్కొన్నారు.హొళగుందలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య, టీడీపీ సీనియర్ నాయకులు దుర్గయ్య, ఆదం, బకాడి వీరేష్ తదితరులు పాల్గొన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందిస్తూ, ప్రజల సంక్షేమం కోసం కలిసికట్టుగా కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

## టీవీ మెకానిక్ షాపులో అగ్నిప్రమాదం.. రూ.50 వేల నష్టం



**ప్యాపిలి న్యూస్ నేడు:** ప్యాపిలి పట్టణంలోని యూనియన్ బ్యాంక్ ఎదురుగా ఉన్న టీవీ మెకానిక్ షాపులో సోమవారం ఉదయం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో షాపులోని టీవీలు, డిష్ వైర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కాలిబూడిదయ్యాయి.డిష్ ఆంజనేయులు టీవీ మెకానిక్ షాపు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారు. మరమ్మతుల కోసం వినియోగదారులు ఇచ్చిన టీవీలతో పాటు షాపులోని ఇతర సామగ్రి అగ్నికి ఆహుతైనట్లు బాధితుడు తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తులు షాపుకు నిప్పు పెట్టి ఉంటారని ఆయన అనుమానం వ్యక్తం చేశారు.అగ్నిప్రమాదం గురించి స్థానికులు డోన్ అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది చేరుకునేలోపే స్థానికులు మంటలను అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించారు. అయితే అప్పటికే షాపులోని ఎలక్ట్రానిక్ పరికరాలు కాలిపోయాయి.ఈ ప్రమాదంలో సుమారు రూ.50 వేల వరకు ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి తనను ఆదుకోవాలని ఆయన కోరారు

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించిన కలెక్టర్

**అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు.. జగన్నాథ గట్టులో అక్రమ మైనింగ్‌పై చర్యలకు ఆదేశాలు**

**కర్నూలు, న్యూస్ నేడు :** జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి సానుకూలంగా స్పందించారు. జర్నలిస్టుల సమస్యలపై ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ( ఏపీడబ్ల్యూజేఎఫ్ ) కర్నూలు జిల్లా కమిటీ సోమవారం కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించింది. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు, రైల్వే పాసుల పునరుద్ధరణ, పెన్షన్ సౌకర్యం, జర్నలిస్టులపై దాడులు, అక్రమ కేసుల నివారణతో పాటు జగన్నాథ గట్టులోని జర్నలిస్టుల ఇళ్ల స్థలాల్లో జరుగుతున్న అక్రమ మైనింగ్ అంశాలను ప్రతినిధి బృందం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లింది.ఇళ్ల స్థలాల కోసం ప్రత్యేక కమిటీ జిల్లాలో ఇళ్ల స్థలాలు లేని అర్హులైన జర్నలిస్టుల సమస్యను పరిష్కరించేందుకు తన నేతృత్వంలో జాయింట్ కలెక్టర్ (జేసీ), జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో)లతో కూడిన కమిటీ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించినట్లు ఏపీడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధులు తెలిపారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం కేటాయించడంతో పాటు ఇళ్ల నిర్మాణానికి కూడా చర్యలు తీసుకోవాలని సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు.సిటీ గైడ్స్ చూడండి

**అక్రమ మైనింగ్‌పై చర్యలకు ఆదేశాలు**

కర్నూలు నగరంలోని జగన్నాథ గట్టులో గతంలో జర్నలిస్టులకు కేటాయించిన ఇళ్ల స్థలాల పరిధిలో అక్రమ మైనింగ్ జరుగుతోందని ఏపీడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధులు కలెక్టర్‌కు వివరించారు. దీనిపై స్పందించిన కలెక్టర్ సంబంధిత మైనింగ్ అధికారులకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు.

**జర్నలిస్టుల ఇతర సమస్యల పరిష్కారానికి విజ్ఞప్తి**

ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.జి. ప్రసాద్ మాట్లాడుతూ.. జర్నలిస్టులు నిరంతరం ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్నప్పటికీ, వారు ఎదుర్కొంటున్న సమస్యలకు తగిన పరిష్కారం లభించడం లేదని పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం ప్రాధాన్యంగా తీసుకొని పరిష్కరించాలని కోరారు. గతంలో మాదిరిగా జర్నలిస్టులకు రైల్వే పాసులను పునరుద్ధరించాలని, 58 సంవత్సరాల వయస్సులో పదవీ విరమణ చేసిన జర్నలిస్టులకు నెలకు కనీసం రూ.10 వేల పెన్షన్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. విధి నిర్వహణలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, నిర్బంధాలు, అక్రమ కేసులను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.

**ఏపీడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధి బృందం**

జిల్లా అధ్యక్షుడు ఎం. శివశంకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షుడు గుడిసె శివన్న, జిల్లా అధ్యక్షుడు ఎం. శివశంకర్, ప్రధాన కార్యదర్శి టి.జి. ప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శులు జయరాజు, ఉరుకుందు, నగర కార్యదర్శి ఎర్రమల, మోహన్, శ్రీనాథ్ రెడ్డి తదితరులు పాల్గొని జర్నలిస్టుల సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్‌కు అందజేశారు.



## నర్సింగ్ విద్యార్థులు దోమల నిర్మూలన పై అవగాహన

- ఫీల్డ్ సర్వే చేసినప్పుడు ప్రజలకు దోమలపై అవగాహన కల్పించాలి
- గోపన్నపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా:రోజా లలిత,అసిస్టెంట్ మలేరియా అధికారి జే.గోవిందరావు
- ఆశ్రం మెడికల్ కళాశాల నర్సింగ్ ట్రైనింగ్ విద్యార్థులకు కీటకాలు వలన వచ్చే వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమం



**ఏలూరుజిల్లా ప్రతినిధి,న్యూస్ నేడు:** నర్సింగ్ విద్యార్థులు దోమలు గూర్చి దోమ ద్వారా వచ్చే వ్యాధులు గూర్చి దోమల నిర్మూలన పద్ధతులు గూర్చి సంపూర్ణంగా అవగాహన కలిగి ఉండాలని, ఫీల్డ్ సర్వే చేసినప్పుడు ప్రజలకు దోమల గూర్చి అవగాహన కల్పించాలని గోపన్నపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రోజా లలిత మరియు అసిస్టెంట్ మలేరియా అధికారి జే.గోవిందరావు సూచించారు స్థానిక గోపన్నపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శించి ట్రైనింగ్ నిమిత్తం వచ్చిన ఆశ్రం మెడికల్ కళాశాల నర్సింగ్ విద్యార్థులకు కీటకాలు కుట్టడం వలన వచ్చే వ్యాధుల పట్ల అవగాహన కల్పించి మాట్లాడుతూ కీటకాలలో అత్యంత ప్రమాదకరమైన కీటకం దోమని , ప్రపంచంలో 3000 రకాల దోమలు ఉన్నప్పటికీ 3 రకాల దోమల వల్లే మనకు వ్యాధులు సంక్రమిస్తాయని, ఆడ అనాఫిలిస్ దోమ వలన మలేరియా ఆడ ఎడిస్ దోమ కుట్టడం వలన డెంగ్యూ చికెన్ గునియా జికా, ఆడ క్యూలెక్స్ దోమ కుట్టడం వలన బాధకాలు, మెదడువాపు, వంటి ప్రాణాంతక వ్యాధులు సంక్రమింపజేసే ప్రమాదకరమైన కీటకమని కోట్లాది ప్రజలు దోమల ద్వారా వచ్చే వ్యాధులు తో బాధపడుతున్నారని, అనేక లక్షల మంది చనిపోతున్నారని కాబట్టి దోమల నిర్మూలన మనందరి బాధ్యతని, మనకి ఎక్కువగా హాని చేసే దోమలు డెంగ్యూ కారక దోమ, మలేరియా కారక దోమ మా గృహాలు నిల్వ చేసే మంచి నీళ్లలో పెరుగుతాయని కాబట్టి ప్రజలు వారానికి ఒకసారి ఫ్రైడే డ్రై డే ఆచరించాలని , దోమలు పెరిగే స్థలాల డ్రమ్ములు నీళ్ల తొట్టెలు, పూల కుండీలు, కొబ్బరి బొండాలు టైర్లు, రుబ్బురోలు పల్లపు నీటి ప్రాంతాలు నీరు నిలవ లేకుండా చూసుకోవాలని నర్సింగ్ విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పించాలని, డెంగ్యూ దోమ ఎడిష్ దోమ పగటి పూట, మలేరియా ఆడ అనాఫిలష్ దోమ రాత్రి కుడుతుందని సూచించారు. ఈ కార్యక్రములో పబ్లిక్ హెల్త్ నర్సాఫీసర్ సత్యవతి హెల్త్ సూపర్వైజర్ సుబ్రహ్మణ్యం హెల్త్ అసిస్టెంట్స్ రమేష్ బాబు ఆదినారాయణ, ఇర్ఫాన్ , నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు సూచించారు . ఈ కార్యక్రములో పబ్లిక్ హెల్త్ నర్సాఫీసర్ సత్యవతి హెల్త్ సూపర్వైజర్ సుబ్రహ్మణ్యం హెల్త్ అసిస్టెంట్స్ రమేష్ బాబు ఆదినారాయణ, ఇర్ఫాన్ , నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలకు రాష్ట్ర స్థాయి 'స్వచ్ఛ అవార్డు'

- జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి
- గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల సిబ్బంది ఇదే ఒరవడిని కొనసాగించాలని సూచించన



**ఏలూరుజిల్లా ప్రతినిధి,న్యూస్ నేడు:** బుట్టాయిగూడెంలోని గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల రాష్ట్ర స్థాయి 'స్వచ్ఛ అవార్డు' సాధించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. బుట్టాయిగూడెంలోని గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల సిబ్బంది తమ పాఠశాల సాధించిన రాష్ట్రస్థాయి 'స్వచ్ఛ అవార్డు' ను సోమవారం స్థానిక కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కు తెలియజేసి తమ5 సంతోషాన్ని కలెక్టర్ తో పంచుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ మారుమూల గ్రామంలోని గిరిజన సంక్షేమ రెసిడెంటిల్ పాఠశాల రాష్ట్రస్థాయి అవార్డు ను సాధించడం గొప్పవిషయమని, జిల్లాలోని పాఠశాలలలకు స్ఫూర్తిదాయంగా నిలిచారన్నారు. ఈ అవార్డును జిల్లాలో ప్రతీ పాఠశాల సిబ్బంది స్ఫూర్తిగా తీసుకుని రానున్న సంవత్సరంలో మరిన్ని రాష్ట్ర అవార్డులు సాధించేలా కృషి చేయాలన్నారు. బుట్టాయిగూడెంలోని గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల సిబ్బంది ఇదే ఒరవడిని కొనసాగించాలని సూచించారు.

## మద్యం షాపుల కొరకు దరఖాస్తులు ఆహ్వానం

- దరఖాస్తుదారులు ఈనెల 19 వ తేదీ అర్ధరాత్రి వరకుదరఖాస్తు చేసుకోవచ్చ
- ఆకివీడు ఎక్సైజ్ సీఐ ఏ.వాసు వేణి



**ఏలూరుజిల్లా ప్రతినిధి,న్యూస్ నేడు:** ఆకివీడు ప్రొహిబిషన్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల 2026 -- 2027సంవత్సరానికి గాను మద్యం షాపులు లైసెన్సొందేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆకివీడు ఎక్సైజ్ సీఐ ఏ.వాసు వేణి కోరారు. ఆదివారం ఆమెఒక పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఆకివీడు టౌన్1, ఆకివీడు రూరల్-3, కాళ్ల మండలంలో ఒక షాపుకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందని దరఖాస్తుదారులు ఈనెల 19 వ తేదీ అర్ధరాత్రి వరకు దరఖాస్తు చేసుకోవచ్చని ఈనెల 21వ తేదీ ఉదయం ఎనిమిది గంటలకు భీమవరం కలెక్టర్ సమక్షంలో సదరు దరఖాస్తుదారుల సమక్షంలో లాటరీ ద్వారా ఎంపిక చేసిదరఖాస్తుదారులకు షాపులను కేటాయించడం జరుగుతుందని ఆమె తెలిపారు.

# ఏలూరు పార్లమెంటు పరిధిలో రూ. 20 కోట్ల రోడ్ల పనులకు అనుమతి

- ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్
- గ్రామాల్లో రూ.20 కోట్ల విలువైన పనులకు నిధులు మంజూరు
- వీబీ-జీ రామ్ జీ పథకంలో కొత్త సీసీ రోడ్ల నిర్మాణం
- వెంటనే పనులు చేపట్టాలని నాయకులకు దిశా నిర్దేశం చేసిన ఎంపీ
- పంచాయతీ తీర్మానాలు అందకపోవడం వల్ల అనుమతులు ఇవ్వని గ్రామాలకు రెండో విడతలో నిధులు



**ఏలూరుజిల్లా ప్రతినిధి,న్యూస్ నేడు:** వీబీ-జీ రామ్ జీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో భాగంగా ఈ ఏడాది (2026-27) దాదాపు 20 కోట్ల విలువైన సీసీ రోడ్లకు అనుమతులు మంజూరు చేశామన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ఎన్నికల కోడ్ రాకముందే ఇప్పటి వరకూ మంజూరైన పనులను వెంటనే మొదలు పెట్టాలని నాయకులకు, అధికారులకు ఎంపీ సూచించారు. ఈ మేరకు ఏలూరు పార్లమెంటు పరిధిలోని 27 మండలాల టీడీపీ ఇన్‌ఛార్జిలు, నాయకులతో కాన్ఫరెన్స్ కాల్ ద్వారా మాట్లాడిన ఎంపీ, ఆ వివరాలను మీడియాకు విడుదల చేశారు. ఎమ్మెల్యేలు, మండల నాయకులు, ప్రజల నుంచి తన వద్దకు వచ్చిన వినతుల మేరకు దాదాపు అన్ని పనులు కూడా మంజూరు చేయడం జరిగిందని ఎంపీ స్పష్టం చేశారు. మంజూరు చేసిన పనుల వివరాలను ఎమ్మెల్యేలకి, మండల పార్టీ అధ్యక్షులకి, పార్టీ ఇంచార్జిలకు అందరికీ కూడా తన కార్యాలయం ద్వారా సమాచారం అందించామని చెప్పిన ఎంపీ, పనులు మంజూరు అయిన గ్రామాలలో వెంటనే శంకుస్థాపనలు చేసి, పనులు మొదలు పెట్టాలని కోరారు. 2026-27 ఏడాదికిగాను ఇప్పటి వరకూ మంజూరు చేసిన పనుల్లో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో మొత్తం రూ.19.8 కోట్లు విలువైన సీసీ రోడ్లు మంజూరు చేసినట్లు ఎంపీ వివరించారు. పంచాయతీల తీర్మానాలు అందకపోవడం వల్ల పనులు మంజూరు కాని గ్రామాలకు రాబోవు రోజుల్లో రెండో విడతలో నిధులు మంజూరు చేస్తామని ఎంపీ తెలిపారు. గత ఏడాది భారీగా స్మశానవాటికలకు నిధులు కేటాయించామని,వాటి పనులు దాదాపు పూర్తికావచ్చాయని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ చెప్పారు. అయితే, ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు స్మశానవాటికలకు నిధులు కేటాయించడంలేదన్నారు. స్మశానవాటికలకు రాబోవు రోజుల్లో మళ్ళీ నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఏలూరు పార్లమెంటు పరిధిలోని అన్ని మండలాలలో మండల నాయకులు, ఇంచార్జిలు గాని, సర్పంచులుగానీ, ప్రజలుగానీ ఎవరెవరు రోడ్లు అడిగారో వాళ్ళందరికీ కూడా సీసీ రోడ్లు మంజూరు చేశామని ఎంపీ స్పష్టం చేశారు. అన్ని పనులు వెంటనే మొదలుపెట్టాలని మండల పార్టీ నాయకులకు, పార్టీ ఇంచార్జిలకు ఎంపీ దిశానిర్ధేశం చేశారు.

# అక్రమ అరెస్టులను ఖండించండి

- సర్ ప్రక్రియ రద్దు చేసేంతవరకు పోరాటాలు జరుపుతాం
- సిపిఐ,సిపిఐ(ఎం) సిపిఐ(ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ,కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్




**ఏలూరుజిల్లా ప్రతినిధి,న్యూస్ నేడు:** సిపిఐ, సిపిఐ (ఎం), సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ,కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో అరెస్టులను ఖండించాలని,కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీనామా చేయాలని,సర్ ప్రక్రియను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఏలూరు పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ జ్ఞానేష్ కుమార్ నేతృత్వంలో ఎన్నికల కమిషన్ బిజెపి అధికారాన్ని సుస్థిరం చేసేందుకు పనిచేస్తుందని ఆరోపించారు. జ్ఞానేష్ కుమార్ తనతో పాటు ఉన్న ఇతర కమిషనర్ల అభ్యంతరాలను పరిగణలోకి తీసుకోకుండా ఏకపక్షంగా బిజెపి కోసం పని చేశాడని ఆరోపించారు. దేశవ్యాప్తంగా 18 కోట్ల ఓట్లను కుట్రపూరితంగా తొలగించారని దీనిని వ్యతిరేకిస్తూ దేశంలోని వామపక్ష పార్టీలు ప్రజాస్వామిక వాదులు చేస్తున్న ఆందోళనను కేంద్ర ప్రభుత్వం అణచివేయడానికి అనేక కుట్రలు పన్నుతుందని విమర్శించారు. ఇందులో భాగంగా ముందస్తుగా అక్రమ అరెస్టులు చేస్తూ నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారని విమర్శించారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న అక్రమ నిర్బంధాలకు వ్యతిరేకంగా అక్రమ అరెస్టులను ఖండిస్తూ జరుగుతున్న ఆందోళనలకు ప్రజలంతా మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. సిపిఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.ఎన్.వి.డి.ప్రసాద్ మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీతో సహా దేశవ్యాప్తంగా సర్ ప్రక్రియను రద్దుచేసి సీఈసీ జ్ఞానేష్ కుమార్ ను తొలగించాలని ఆందోళనలు చేస్తున్న వారిపై అక్రమ పోలీస్ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ప్రజాస్వామ్యయుత పద్ధతుల్లో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న వారిపై కేంద్ర ప్రభుత్వం అణిచివేత ధోరణితో పోలీసుల ద్వారా నిర్బంధకాండను ప్రయోగిస్తుందని విమర్శించారు. తొలగించిన ఓట్లను తిరిగి నమోదు చేసేంత వరకు పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరావు, ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమశంకర్, ఏలూరు ఏరియా సహాయ కార్యదర్శి కురేళ్ళ వరప్రసాద్, ఏరియా నాయకులు ఉప్పులూరి లక్ష్మి,భవాని,ఎం.ఏ.హకిమ్, ఏఐటీయూసీ ఏలూరు జిల్లా కార్యదర్శి ఆర్ఎస్ డాంగే, తమ్మిశెట్టి రమణయ్య, సిపిఎం నగర కార్యదర్శి పంపన రవి కుమార్, వై.యస్.కనకారావు,కడలి రామాంజనేయులు, జై.గోపి,కే శ్రీనివాస్, గనిగంటి కోటేశ్వరరావు మొహిద్దిన్, సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు బద్ధ వెంకట్రావు,సోమయ్య, లోట్ల సత్యనారాయణ,ఎం.నాగరాజు, నాగేశ్వరరావు, ఎర్ర శ్రీనివాసరావు, విజయలక్ష్మి, ఏం అప్పారావు, దానవర ప్రసాద్ ఎస్ రామ్మోహన్, మాణికల నాగరాజు , నాగేశ్వరరావు నాగ్రహు బాబు,ం, రామోహన్, దుళ్ల వీరినాయుడు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ బాబు ప్రసాద్,ఎస్ వి సుబ్బారావు.ఎస్ కే నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# యాప్ ద్వారా ఎరువుల అమ్మకాల వస్తున్న రైతుల ఇబ్బందులను తొలగించాలి

- వ్యవసాయ శాఖ ఏడి సుబ్బారావు,మండల వ్యవసాయ అధికారులకు వినతి పత్రం
- రైతులకు సరిపడా ఎరువుల అందించాలి
- పెంచిన ఎరువుల ధరలు తగ్గించాలి
- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రంగాపురంలో రైతులు ధర్నామ్యాప్‌లు చూడండి



**ఏలూరుజిల్లా ప్రతినిధి,న్యూస్ నేడు:** లింగపాలెం యాప్ ద్వారా ఎరువుల అమ్మకాల్లో వస్తున్న రైతుల ఇబ్బందులను వెంటనే తొలగించాలని, రైతులకు అవసరమైన సరిపడా ఎరువులు అందించాలని, పెంచిన ఎరువుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో లింగపాలెం మండలం రంగాపురంలో సోమవారం రైతులు ధర్నా నిర్వహించారు.స్థానిక కళ్యాణ మండపం వద్ద ఎరువుల యాప్ పై వ్యవసాయ శాఖ నిర్వహించిన అవగాహన సదస్సు వద్ద వ్యవసాయ శాఖ ఏడి సుబ్బారావు, మండల వ్యవసాయ అధికారులకు వినతి పత్రం అందజేశారు. యాప్ ద్వారా ఎరువులు అమ్మకాలు వలన ఎరువులు అందక నష్టపోతున్నామంటూ రైతులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్, కోకో రైతుల సంఘం జిల్లా నాయకులు మోరంపూడి సుబ్రహ్మణ్యం, రైతులు ఓబిలినేని రామచంద్రం, బొల్లిన శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులు ఎంతో కష్టపడి పంటలు పండిస్తుంటే సరిపడా అవసరమైన ఎరువులు అందించకపోవడం వలన చాలా ఇబ్బందులు పడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. యాప్ ద్వారా కొనుగోలు వలన ఓటీపీలు కూడా తెలియక గంటల తరబడి ఎరువుల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి వస్తోందన్నారు. యూరియా, డిఎపి వంటి ఎరువులు అమ్మకాల్లో సీలింగ్ పెట్టడం వలన రైతులకు సరిపడా అందడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం సబ్సిడీని తగ్గించుకోవడం కోసం ఎరువులు అమ్మకాలు కుదింపులో భాగమేనని చెప్పారు. సకాలంలో ఎరువులు వెయ్యకపోవడం వలన దిగుబడులు తగ్గిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎల్ నినో ప్రభావం లేకపోతే రైతులు ఎరువులు కోసం రోడ్ల ఎక్కాల్సిన పరిస్థితి వచ్చేదన్నారు. లింగపాలెం మండలంలో ఆయిల్ పామ్, కోకో, కొబ్బరి, మిర్చి, నాటు పొగాకు, మొక్కజొన్న, వరి వంటి పంటలను రైతులు పండిస్తున్నారని, ఈ పంటలకు అవసరమైన ఎరువులు ఎటువంటి ఇబ్బంది లేకుండా రైతులు అందించాలని డిమాండ్ చేశారు. టెన్షన్ ఎరువుల ధరలు రైతులకు భారంగా ఉందని, సాగు ఖర్చులు పెరిగిపోయి నష్టపోవాల్సి వస్తోందన్నారు. పెంచిన ఎరువుల ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఎరువుల సమస్యలపై గ్రామ గ్రామాన ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆయా పంటల రైతులు గరిమెళ్ళ సత్యనారాయణ, పాకలపాటి సుబ్బారావు, జి.శివన్నారాయణ, బీవీ రత్తయ్య, ఎన్.శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్య లను వేగంగా పరిష్కరించడమే పోలీస్ శాఖ ప్రధాన ధ్యేయం

- ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్
- ఏలూరు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సమావేశం
- నిర్ణీత గడువు లోగా నివేదికలు సమర్పించాలని అధికారులకు ఎస్పీ ఆదేశం





**ఏలూరుజిల్లా ప్రతినిధి,న్యూస్ నేడు:** ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐపీఎస్ అదనపు ఎస్పీ అడ్మిన్ వై. ప్రసాద్ రావు ప్రజల నుండి పిర్యాదులు స్వీకరించారు.ప్రజల సమస్య లను వేగంగా, నిష్పక్ష పాతంగా మరియు పారదర్శకంగా పరిష్కరించడమే పోలీస్ శాఖ ప్రధాన ధ్యేయమని ఏలూరు జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ స్పష్టం చేశారు.ఇందులో భాగంగా జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో పబ్లిక్ గ్రీవెన్స్ (ప్రజల సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మొత్తం 39 పిర్యాదులను ఎస్పీ మరియు అదనపు ఎస్పీ అడ్మిన్ స్వయంగా జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ఫిర్యాదుదారులను కలుసుకుని వారి అర్జీలను స్వీకరించారు. ప్రతి ఒక్కరి సమస్యను ఓపికగా ఆలకించి, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి తక్షణ చర్యలకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు మరింత సులభతరమైన సేవలు అందించేలా ఈ గ్రీవెన్స్ కార్యక్రమా న్ని పూర్తిగా పేపర్‌లెస్ విధానంలో, ఆధునిక సాంకేతిక పరిజ్ఞా నాన్ని ఉపయోగించి పారదర్శకమైన ధర్మ యాప్ ద్వారా చేపట్టారు. ప్రజలు తమ ఫిర్యాదుల పురోగతి మరియు స్థితిగతులను తెలుసుకోవడానికి 1100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించి సమాచారం పొందవచ్చని సూచించారు.ఏలూరు జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని, ప్రజల నమ్మకాన్ని కాపాడుతూ బాధితులకు వేగంగా న్యాయం అందించడమే మా బాధ్యత అని అధికారులు తెలియ చేసినారు.

## పిజిఆర్ఎస్‌లో బహుళ వైకల్య దివ్యాంగుని సమస్యకు 1నిముషాలలో పరిష్కారం

జిల్లా కలెక్టర్ కె,అధికారులకు కృతజ్ఞతలు తెలియజేసిన కుటుంబ సభ్యులు



**ఏలూరుజిల్లా ప్రతినిధి,న్యూస్ నేడు:** స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు హాలులో సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో సమస్యతో వచ్చిన దివ్యాంగుని సమస్యకు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తక్షణమే పరిష్కారం చూపారు. భీమవరం మండలం రాయలం గ్రామానికి చెందిన తోట వెంకటేశ్వరరావు కుమారుడు తోట సమీర్ బహుళ వైకల్యంతో బాధపడుతున్నారు. ఏలూరు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో సదరం ధ్రువీకరణ పత్రం కోసం దరఖాస్తు చేసుకోగా, ధ్రువీకరణ పత్రం సక్రమంగా జారీ కాలేదు. ఈ విషయంపై సోమవారం కలెక్టరేట్లో పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ను కలిసి తమ సమస్యను తెలియజేసి, పరిష్కరించాల్సిందిగా కోరగా, వెంటనే జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి ఏలూరు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి చెందిన వైద్యాధికారి ఫోన్ చేసి సమస్యను తెలియజేసి, వెంటనే సర్టిఫికెట్ అందించాల్సిందిగా ఆదేశించారు. అధికారులు వెంటనే స్పందించి సరిచేసి సదరం ధ్రువీకరణ పత్రాన్ని పిజిఆర్ఎస్ కార్యక్రమంలో తీసుకువచ్చి తోట సమీర్ కుటుంబ సభ్యులకు అందించారు. తమ సమస్యకు సానుకూలంగా స్పందించి నిముషాల వ్యవధిలోనే పరిష్కారానికి చర్యలు తీసుకున్న జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి కి, వైద్యాధికారులకు తోట సమీర్ కుటుంబ సభ్యులు తమ కృతజ్ఞతలు తెలియజేసారు. జిల్లా జాయింటు కలెక్టరు డా:యం.జె.అభిషేక్ గౌడ, అసిస్టెంట్ కలెక్టర్ సిహెచ్. శ్రావణ్ కుమార్ రెడ్డి, ఇంచార్జి జిల్లా రెవిన్యూ అధికారి, ఎస్సీ కార్పొరేషన్ ఇడి యం.ముక్కంటి,విజిలెన్స్ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు యల్.దేవకీదేవి ఉన్నారు.

# సంజూ శాంసన్‌కు అగ్నిపరీక్ష..

## మిగిలిన రెండు మ్యాచ్‌ల్లో ఏం చేస్తాడో?




వెస్టిండీస్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌లో భారత ఆటగాళ్లు తమ సత్తా చాటుతుండగా.. వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ మాత్రం ఆశించిన స్థాయిలో రాణించలేకపోతున్నాడు. వరుసగా తక్కువ స్కోర్లకే పరిమితం కావడంతో అతడి బ్యాటింగ్‌పై చర్చ మొదలైంది. కీలక సమయంలో పరుగులు చేయలేకపోవడం సంజూపై ఒత్తిడిని పెంచుతోంది. దీంతో రాబోయే మ్యాచ్‌ల్లో అతడు ఎలా ఆడతాడనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది.

వరుస వైఫల్యాలతో పెరుగుతున్న ఒత్తిడి

సంజూ శాంసన్ ప్రతిభావంతుడైన బ్యాటర్‌గా గుర్తింపు పొందినప్పటికీ.. నిలకడైన ప్రదర్శన ఇవ్వడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అఫ్గానిస్థాన్‌తో టీ20 సిరీస్, ఆసియా క్రీడల్లోనూ ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడని విమర్శలు ఉన్నాయి. ఇప్పుడు వెస్టిండీస్‌తో సిరీస్‌లోనూ అదే పరిస్థితి కొనసాగుతోంది. ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్‌లో 11 పరుగులు చేసిన సంజూ.. మూడో మ్యాచ్‌లో కేవలం 2 పరుగులకే వెనుదిరిగాడు. భారీ ఇన్నింగ్స్ ఆడతాడని ఆశించిన అభిమానులకు అతడి ప్రదర్శన నిరాశ కలిగించింది. క్రీజులో ఎక్కువ సమయం గడిపి జట్టుకు ఉపయోగపడే పరుగులు చేయాల్సిన అవసరం అతడిపై ఉంది.

**మిగిలిన మ్యాచ్‌లు కీలకం**

సిరీస్‌లో మిగిలిన రెండు మ్యాచ్‌లు సంజూ శాంసన్‌కు ముఖ్యమైనవిగా మారనున్నాయి. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని మంచి స్కోర్లు సాధిస్తే జట్టులో తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకోవచ్చు. ముఖ్యంగా ఒత్తిడిలోనూ ప్రశాంతంగా బ్యాటింగ్ చేయడం, చెత్త బంతులను బౌండరీలకు తరలించడం, ఇన్నింగ్స్‌ను చివరి వరకు కొనసాగించడం అతడికి కీలకం కానున్నాయి. అయితే, కొన్ని మ్యాచ్‌లలో తక్కువ స్కోర్లు చేసినంత మాత్రాన ఆటగాడి ప్రతిభను పూర్తిగా అంచనా వేయలేం. ప్రత్యర్థి బౌలింగ్, మ్యాచ్ పరిస్థితులు, బ్యాటింగ్ ఆర్డర్ వంటి అంశాలు కూడా ప్రదర్శనపై ప్రభావం చూపుతాయి. అందువల్ల సంజూకు లభించే అవకాశాలను జట్టు మేనేజ్‌మెంట్ ఎలా పరిగణనలోకి తీసుకుంటుందనేది చూడాలి.

**జట్టులో చోటుపై చర్చ**

భారత జట్టులో స్థానం కోసం పోటీ తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ప్రతి ఆటగాడి ప్రదర్శనకు ప్రాధాన్యం ఉంటుంది. ముఖ్యంగా టీ20 ఫార్మాట్‌లో వేగంగా పరుగులు సాధించడంతో పాటు నిలకడగా రాణించడం అవసరం. సంజూ మిగిలిన మ్యాచ్‌ల్లోనూ విఫలమైతే అతడి స్థానంపై చర్చ జరిగే అవకాశం ఉందని క్రికెట్ అభిమానులు భావిస్తున్నారు. అయితే, అతడిని జట్టు నుంచి తప్పిస్తారా లేదా అనే విషయంపై అధికారిక సమాచారం లేదు. తుది నిర్ణయం ఆటగాడి ప్రస్తుత ఫామ్, జట్టు అవసరాలు, వ్యూహాలు, ఇతర ఆటగాళ్ల ప్రదర్శన వంటి అంశాలపై ఆధారపడి ఉంటుంది.

**అభిమానుల ఆశలు నెరవేరేనా?**

సంజూ శాంసన్ నుంచి అభిమానులు పెద్ద ఇన్నింగ్స్ ఆశిస్తున్నారు. అతడికి మంచి ఆరంభం లభిస్తే దానిని భారీ స్కోరుగా మలచగల సామర్థ్యం ఉందనే నమ్మకం అభిమానుల్లో ఉంది. ఇప్పుడు ఆ సామర్థ్యాన్ని మైదానంలో నిరూపించుకోవాల్సిన సమయం వచ్చింది. మిగిలిన మ్యాచ్‌ల్లో సంజూ బ్యాట్‌తో సమాధానం చెబుతాడా? తన ఫామ్‌ను తిరిగి అందిపుచ్చుకుని జట్టులో స్థానాన్ని నిలబెట్టుకుంటాడా? అన్నది ఆసక్తికరంగా మారింది.

# బౌలర్లు అదరగొట్టారు..పక్కా ప్రణాళికతోనే విజయం సాధించాం: నితీశ్ రెడ్డి




ఇండోర్ వేదికగా వెస్టిండీస్‌తో జరిగిన మూడో టీ20లో పక్కా ప్రణాళికలతోనే విజయం సాధించామని టీమిండియా ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్‌రెడ్డి వెల్లడించాడు. మ్యాచ్ అనంతరం మాట్లాడుతూ.. భారీ స్కోరును కాపాడుకునే క్రమంలో బౌలర్లు తమ ప్రణాళికలను అత్యంత కచ్చితంగా అమలు చేయడం వల్లే ఈ గెలుపు సాధ్యమైందని ప్రశంసించాడు. గెలుపు ఎప్పుడూ గొప్ప అనుభూతిని ఇస్తుందని, తమ జట్టు ప్రదర్శన పట్ల గర్వంగా ఉందని పేర్కొన్నాడు.

**చివరి ఓవర్లలో డిఫెన్సివ్ వ్యూహంపై ప్రధాన దృష్టి**

స్కోరును డిఫెండ్ చేసుకోవడం అంత తేలిక కాదని మాకు ముందే తెలుసునని నితీశ్ తెలిపాడు. “చివరి ఓవర్లలో వికెట్లు తీయడం కంటే, పరుగులను నియంత్రించడంపైనే మా బౌలర్లు ఎక్కువగా దృష్టి పెట్టారు. కొన్నిసార్లు డిఫెన్సివ్ ప్లానే మనకు అటాకింగ్ ప్లాన్‌గా అద్భుతంగా పనిచేస్తుంది. కెప్టెన్ నుంచి స్పష్టమైన ఆదేశాలు అందాయి. ఒకవేళ సిక్స్ ఇచ్చినా సరే, మేం అనుకున్న ప్లాన్స్‌కే కట్టుబడి ఉండాలని భావించాం” అని వివరించాడు. ఈ మ్యాచ్‌లో నితీశ్ 21 పరుగులు చేయడంతో పాటు, బౌలింగ్‌లో ఒక వికెట్ పడగొట్టాడు.

**ప్రిన్స్ యాదవ్ కీలక ఇన్నింగ్స్ -- సిరీస్‌లో భారత్ ఆధిక్యం**

చిన్న బౌండరీలు ఉన్న పిచ్‌పై భారీ స్కోరు సాధించడం గురించి మాట్లాడుతూ.. లోయర్ ఆర్డర్‌లో ప్రిన్స్ యాదవ్ ఆడిన కీలక ఇన్నింగ్స్‌ను నితీశ్ ప్రత్యేకంగా ప్రశంసించాడు. “మేం బ్యాటింగ్‌ను బాగానే ఆరంభించినా, మధ్యలో కొన్ని వికెట్లు కోల్పోయాం. కానీ, చివరిలో ప్రిన్స్ యాదవ్ కేవలం 6 బంతుల్లో 13 పరుగులు చేసి నాటౌట్‌గా నిలవడం వల్ల జట్టు స్కోరు 223 పరుగులకు చేరడంలో ఎంతగానో ఉపయోగపడింది” అని తెలిపాడు. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 223 పరుగులు చేయగా, ఛేదనలో వెస్టిండీస్ 209/7 స్కోరుకే పరిమితమైంది. ఈ విజయంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 2–1 ఆధిక్యంలోకి దూసుకెళ్లగా, నాలుగో టీ20 మ్యాచ్ బుధవారం హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో జరగనుంది

# మూడో టీ20లో భారత్ ఘన విజయం



ఇండోర్ వేదికగా వెస్టిండీస్‌తో జరిగిన మూడో టీ20లో టీమిండియా 14 పరుగుల తేడాతో ఉత్కంఠ విజయం సాధించింది. పరుగుల వరద పారిన ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటర్లు, ఆ తర్వాత బౌలర్లు సమష్టిగా రాణించడంతో భారత్ గెలుపొందింది. ఈ విజయంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో టీమిండియా 2–1 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.

**అభిషేక్ శర్మ మెరుపు ఇన్నింగ్స్ -- భారీ స్కోరు సాధించిన భారత్**

టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 223 పరుగుల భారీ స్కోరు సాధించి ఆలౌటైంది. యువ ఓపెనర్ అభిషేక్ శర్మ (30 బంతుల్లో 69; 6 ఫోర్లు, 5 సిక్సర్లు) విండీస్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. అతనికి ఇషాన్ కిషన్ (18 బంతుల్లో 37) తోడవడంతో స్కోరు బోర్డు పరుగులు పెట్టింది. ఆ తర్వాత తిలక్ వర్మ (28), నితీశ్ కుమార్ రెడ్డి (21), అక్షర్ పటేల్ (20) కూడా కీలక పరుగులు జోడించడంతో భారత్ భారీ స్కోరు చేయగలిగింది. విండీస్ బౌలర్లలో రోస్టన్ చేజ్, షమార్ స్ప్రింగర్, షమార్ జోసెఫ్ తలా రెండు వికెట్లు పడగొట్టారు.

**అర్ష్‌దీప్ సింగ్ రాణించడంతో విండీస్ కట్టడి**

224 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో వెస్టిండీస్‌కు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఫామ్‌లో ఉన్న కెప్టెన్ షాయ్ హోప్ (5)ను అర్ష్‌దీప్ సింగ్ తక్కువ స్కోరుకే పెవిలియన్ చేర్చాడు. అయితే, షిమ్రాన్ హెట్మెయర్ (43), కమిల్ పూరన్ (42) దూకుడుగా ఆడి జట్టును ఆదుకునే ప్రయత్నం చేశారు. భారత బౌలర్లు క్రమం తప్పకుండా వికెట్లు తీయడంతో విండీస్ లక్ష్యానికి దూరమైంది. చివర్లో షమార్ స్ప్రింగర్ (11 బంతుల్లో 35 నాటౌట్) మెరుపు ఇన్నింగ్స్ ఆడినా ఫలితం లేకపోయింది. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్ 3 వికెట్లతో సత్తా చాటగా, నమన్ ధీర్ 2 వికెట్లు తీశాడు.

**సిరీస్ ముఖచిత్రం మరియు తదుపరి మ్యాచ్ షెడ్యూల్**

ఈ సిరీస్‌లో ఒక జట్టు లక్ష్యాన్ని కాపాడుకోవడం ఇదే తొలిసారి. మ్యాచ్‌కు మంచు ప్రభావం పెద్దగా లేకపోవడం భారత బౌలర్లకు కలిసొచ్చింది. ఇరుజట్ల మధ్య నాలుగో టీ20 మ్యాచ్ ఈ నెల 14న హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో జరగనుంది.

# భారత్--శ్రీలంక వన్డే వేదిక మార్పుపై క్లారిటీ ఇచ్చిన బీసీసీఐ

భారత్--శ్రీలంక తొలి వన్డే మ్యాచ్ వేదిక మారబోతోందంటూ వస్తున్న వార్తలపై భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) స్పందించింది. డిసెంబర్ 13న జరగాల్సిన ఈ మ్యాచ్‌ను దిల్లీ నుంచి అహ్మదాబాద్‌కు తరలిస్తున్నట్లు వచ్చిన వార్తల్లో నిజం లేదని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా స్పష్టం చేశారు. వేదిక మార్పుపై ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని తెలిపారు.

దిల్లీ స్టేడియంలో నిర్మాణ పనులు

భారత్--శ్రీలంక తొలి వన్డేకు దిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం ఆతిథ్యం ఇవ్వాల్సి ఉంది. అయితే, స్టేడియంలో నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో మ్యాచ్‌ను అహ్మదాబాద్‌కు తరలించే అవకాశం ఉందంటూ వార్తలు వెలువడ్డాయి. దీంతో మ్యాచ్ వేదికపై సందిగ్ధత నెలకొంది.వార్తలు చదవండి

**అధికారిక ప్రకటన కోసం ఎదురుచూపులు**

వేదిక మార్పుపై వస్తున్న వార్తలను దేవజిత్ సైకియా ఖండించారు. మ్యాచ్‌ను అహ్మదాబాద్‌కు మార్చే నిర్ణయం ఇంకా తీసుకోలేదని స్పష్టం చేశారు. షెడ్యూల్, వేదికకు సంబంధించిన తాజా వివరాల కోసం బీసీసీఐ అధికారిక ప్రకటనలను పరిశీలించాలని సూచించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం తొలి వన్డే వేదిక మార్పు ఖరారు కాలేదు. బీసీసీఐ నుంచి అధికారికంగా ఏదైనా మార్పు ప్రకటిస్తేనే మ్యాచ్ ఎక్కడ జరుగుతుందనే విషయంపై స్పష్టత రానుంది. అప్పటివరకు వేదిక మార్పుపై వస్తున్న వార్తలను ధ్రువీకరించిన సమాచారంగా పరిగణించకూడదు.



# పవన్ కళ్యాణ్ 30 ఏళ్ల సినీ జర్నీ



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటునిగా ముప్పై ఏళ్ళు పూర్తి చేసుకున్నారు. పవన్ కళ్యాణ్ మూడుపదుల సినీ ప్రయాణం నటునిగా, దర్శకునిగా, కథకునిగా, నిర్మాతగా తనదైన బాణీ పలికించింది. మెగాస్టార్ చిరంజీవి చిన్నతమ్మునిగా చిత్రసీమలో అడుగుపెట్టిన పవన్ కళ్యాణ్ అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి సినిమాతో తొలిసారి కనిపించి 30 ఏళ్ళు పూర్తయ్యాయి. తొలి సినిమా సమయంలో అన్నచాటు తమ్ముడుగా ఉన్న ఆయన ప్రస్తుతం అన్నకు తగ్గ తమ్మునిగా పయనిస్తున్నారు. అన్న సొంత పార్టీ ప్రజారాజ్యం పెట్టి, తరువాత కాంగ్రెస్‌లో పార్టీని విలీనం చేసి కేంద్రమంత్రిగా సాగారు. పవన్ కళ్యాణ్ సొంతగా జనసేన పార్టీని నెలకొల్పి ఆరంభంలో అపజయాన్ని, తరువాత ఘనవిజయాన్ని సొంతం చేసుకొని ఏపీ డిప్యూటీ సీయమ్‌గా పయనిస్తున్నారు. అలా అన్న బాటలోనే పయనించిన పవన్ కొన్ని విషయాల్లో అన్నకంటే భిన్నంగా సాగారు.

**స్వంత దర్శకత్వ ప్రతిభతో వరుస విజయాలు**

తన కెరీర్‌లో మొదటి నుంచీ పవన్ దూకుడు ప్రదర్శించారు. కళ్యాణ్ పేరుతో అరంగేట్రం చేసిన ఆయన రెండో చిత్రం గోకులంలో సీత నుంచి పవన్ కళ్యాణ్‌గా మారారు. వరుసగా ఏడు సినిమాలతో ఒకదానిని మించి మరొటి అన్నట్టుగా విజయాలు సాధించారు. స్టంట్ కొరియోగ్రాఫర్‌గా కొన్ని చిత్రాల్లో తన ఫైట్స్ తానే కంపోజ్ చేసుకున్నారు పవన్. ఆ పై దర్శకునిగా, కథకునిగా, స్క్రీన్‌ప్లే రైటర్‌గా, నిర్మాతగా సాగారు. ఎనిమిదో సినిమా జానీతో తానే డైరెక్టర్‌గా, రచయితగా సాగారు. తమ్ముడు, బద్రి, ఖుషి చిత్రాల్లో తన ఫైట్స్ తానే కంపోజ్ చేసుకున్నారు. డాడీ సినిమాలో తన అన్న చిరంజీవికే ఓ ఫైట్‌కు కో-ఆర్డినేటర్‌గా పనిచేయడం విశేషం. గుడుంబా శంకర్, సర్దార్ గబ్బర్ సింగ్, అజ్ఞాతవాసి, హరిహర వీరమల్లు చిత్రాలకు కూడా పవన్ స్టంట్స్ కంపోజ్ చేశారు. సర్దార్ గబ్బర్ సింగ్‌కు తానే కథను సమకూర్చి, నిర్మాణంలోనూ పాలు పంచుకున్నారు. అభిమాని నితిన్ హీరోగా చల్ మోహన్ రంగ చిత్రానికి నిర్మాణ భాగస్వామిగా ఉన్నారు.

**రికార్డులు తిరగరాస్తూ జనసేనానిగా దూసుకెళ్తున్న హీరో**

పవన్ కళ్యాణ్ నటన యువతను విశేషంగా ఆకట్టుకుంది. పవన్ సినిమాల్లో ధరించిన కాస్ట్యూమ్ స్టైల్స్‌ను అనుకరిస్తూ ఎంతోమంది ఫ్యాన్స్ అలాంటి దుస్తులు వేసుకొని మురిసిపోయారు. పవన్ ఆదర్శభావాలను పవనిజం అంటూ అభిమానించారు. 2014 రాష్ట్రవిభజన సమయంలో జనసేన పార్టీ వెలసింది. ఆ తరువాత ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారి మరియు రెండోసారి కూటమి ప్రభుత్వం ఏర్పాటులో జనసేన సహకారం సాగింది. ఓ వైపు రాజకీయాల్లో సాగుతూనే అభిమానులను అలరించేందుకు సినిమాల్లో నటిస్తున్నారు పవన్. డిప్యూటీ సీయమ్ అయ్యాక పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు, ఓజీ, ఉస్తాద్ భగత్ సింగ్ వంటి చిత్రాలు వెలుగు చూశాయి. ఓజాస్ గంభీరగా పవన్ ఫ్యాన్స్‌కు పరమానందం పంచారు. రాబోయే రోజుల్లోనూ పవన్ అటు రాజకీయాల్లోనూ, ఇటు సినిమాల్లోనూ తనదైన బాణీ పలికిస్తారు.

## కల్కి 2 షూటింగ్ లో జాయిన్ కాబోతున్న సాయిపల్లవి ?



ప్రభాస్ హీరోగా, నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ సైన్స్ ఫిక్షన్ చిత్రం 'కల్కి 2898 ఏడీ' సీక్వెల్ 'కల్కి 2' గురించి ఆసక్తికరమైన వార్తలు వినిపిస్తున్నాయి. ఈ సినిమాలో ప్రముఖ నటి సాయిపల్లవి నటించనున్నట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ నెల 17 లేదా 18వ తేదీ నుంచి ఆమె షూటింగ్‌లో పాల్గొనే అవకాశం ఉందని సమాచారం. ఇప్పటికే మొదటి భాగంలో దీపికా పదుకొణె పోషించిన పాత్రకు సంబంధించిన చర్చలు కొనసాగుతున్న నేపథ్యంలో, ఆమె స్థానంలో సాయిపల్లవిని తీసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే, సాయిపల్లవి ఎంపిక, ఆమె పోషించనున్న పాత్ర, షూటింగ్‌లో పాల్గొనే తేదీలపై చిత్రబృందం ఇప్పటివరకు అధికారిక ప్రకటన చేయలేదు. దీంతో ఈ వార్తల్లో ఎంతవరకు నిజముందనే దానిపై అభిమానుల్లో ఆసక్తి నెలకొంది.

**రామాయణంలో సీతగా సాయిపల్లవి.. కల్కి 2పై పెరుగుతున్న అంచనాలు**

మరోవైపు సాయిపల్లవి ప్రస్తుతం 'రామాయణ' చిత్రంతోనూ వార్తల్లో నిలుస్తున్నారు. ఈ సినిమాలో ఆమె సీత పాత్రలో నటిస్తున్నారు. ఈ చిత్రం నవంబర్‌లో థియేటర్లలోకి రానున్నట్లు సమాచారం. ఒకవైపు పౌరాణిక ఇతిహాసం 'రామాయణ'లో సీతగా ప్రేక్షకుల ముందుకు రానున్న సాయిపల్లవి, మరోవైపు 'కల్కి 2'లో నటించనున్నారనే వార్తలు సినీ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతున్నాయి. సహజమైన నటనతో గుర్తింపు తెచ్చుకున్న సాయిపల్లవి, కల్కి సీక్వెల్‌లో భాగమైతే ఆమె పాత్ర ఎలా ఉండబోతోందనే చర్చ మొదలైంది. అయితే, 'కల్కి 2'లో ఆమె నటనపై వస్తున్న వార్తలను అధికారికంగా ధ్రువీకరించే వరకు వేచి చూడాల్సిందే.





## అక్టోబర్ 23న ప్రభాస్ ఫౌజీ ధమాకా?

రెబల్ స్టార్ ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు ఒక గొప్ప వార్త అందింది. ఆయన నటిస్తున్న కొత్త చిత్రం ఫౌజీ. ఈ క్రమంలో అక్టోబర్ 23న ప్రభాస్ ఫౌజీ సినిమా గ్లింప్స్ విడుదల చేయడానికి చిత్ర యూనిట్ ఏర్పాట్లు చేస్తోంది. ఇది కేవలం సాధారణ టీజర్‌లా కాకుండా, ప్రతి ఒక్కరిని ఆకట్టుకునేలా భారీ విజువల్స్‌తో డిజైన్ చేస్తున్నారు.

**1940 రజాకార్ల కాలంలో సాగే ప్రేమకథ**

మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలో నవీన్ ఎర్నేని ఈ చిత్రాన్ని చాలా అద్భుతంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమా కథ 1940ల కాలం నాటి రజాకార్ల నేపథ్యంతో సాగుతుంది. ఒక అందమైన ప్రేమకథ, ఆకట్టుకునే యుద్ధ సన్నివేశాలతో దర్శకుడు కథను మలుస్తున్నాడు. ఈ చిత్రంలో ప్రభాస్ సరికొత్త రూపురేఖలతో కనిపించబోతున్నారు.

**:నెట్టింట సంచలనం సృష్టిస్తున్న వినూత్న ప్రచారం**

ఈ స్పెషల్ గ్లింప్స్ రాకతో సినిమాపై ప్రేక్షకులలో అంచనాలు బాగా పెరిగిపోయాయి. చిత్రానికి సంబంధించిన ప్రతి చిన్న విషయం సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది. చిత్ర బృందం అందిస్తున్న ఈ సర్‌ప్రైజ్ చూసేందుకు అభిమానులు చాలా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## దేవి లేకుండా సుకుమార్ మూవీ ?





టాలీవుడ్ చలనచిత్ర పరిశ్రమలో రాజమౌళి -- కీరవాణి జోడీ ఏ విధంగా అయితే సంచలన విజయాలను అందుకుందో, అదే స్థాయిలో దర్శకుడు సుకుమార్ మరియు సంగీత దర్శకుడు దేవి శ్రీ ప్రసాద్ (ఋత్రా) కాంబినేషన్‌కు కూడా ప్రత్యేకమైన క్రేజ్, భారీ ఫాలోయింగ్ ఉంది. 2004లో వచ్చిన 'ఆర్య' సినిమాతో వీరిద్దరి అద్భుత ప్రయాణం ప్రారంభమై, 'పుష్ప: ది రైజ్' వరకు విజయవంతంగా కొనసాగింది. 'జగడం', 'ఆర్య-2', '100% లవ్', 'రంగస్థలం' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలకు దేవి అందించిన సంగీతం సినిమాల విజయాల్లో కీలకపాత్ర పోషించింది. అయితే, వీరిద్దరి మధ్య 'పుష్ప-2' (2024) సినిమా షూటింగ్ మరియు నిర్మాణ సమయంలో మనస్పర్థలు, సృజనాత్మక విభేదాలు వచ్చాయంటూ గత కొంతకాలంగా ఫిలింనగర్ వర్గాల్లో పెద్ద ఎత్తున గుసగుసలు వినిపిస్తున్నాయి.

**రామ్ చరణ్‌తో సుకుమార్ తదుపరి చిత్రం: కొత్త మ్యూజిక్ డైరెక్టర్ వైపు అడుగులు?**

దేవి శ్రీ ప్రసాద్‌తో వచ్చిన విభేదాల నేపథ్యంలో, సుకుమార్ త్వరలో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ (=జ) హీరోగా తెరకెక్కించబోయే ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ కోసం మరో కొత్త సంగీత దర్శకుడిని ఎంచుకునే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇద్దరి మధ్య కెరీర్‌లో ఇప్పటివరకు విడదీయరాని అనుబంధం ఉన్నప్పటికీ, ఈ తాజా పరిణామాలు టాలీవుడ్ ప్రేక్షకులను, అభిమానులను విస్మయానికి గురిచేస్తున్నాయి. ఒకవేళ ఇదే నిజమైతే, దశాబ్దాల కాలంగా టాలీవుడ్‌లో మ్యూజికల్ మ్యాజిక్ చేస్తూ వచ్చిన ఈ క్రేజీ కాంబోకి బ్రేక్ పడినట్టే అవుతుంది. త్వరలోనే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన మ్యూజిక్ డైరెక్టర్ ఎంపికపై అధికారిక స్పష్టత వచ్చే అవకాశం ఉందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.




## రిస్క్‌లో అల్లు అర్జున్

టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తాజాగా మాంత్రికుడు అట్లీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'రాకా' కోసం ఎంతో శ్రమిస్తున్నట్లు సినీ వర్గాల్లో వార్తలు వినిపిస్తున్నాయి. ఈ సినిమాలోని ప్రారంభ సన్నివేశం (ఇంట్రో సీన్) ప్రేక్షకులను విస్మయానికి గురిచేసేలా ఉండాలనే ఉద్దేశంతో, బన్నీ ఇందుకోసం ప్రత్యేకంగా కొన్ని రిస్కీ స్టంట్స్ మరియు యాక్షన్ సీక్వెన్స్‌ను ప్రాక్టీస్ చేస్తున్నట్లు సమాచారం. హాలీవుడ్ స్థాయి ప్రమాణాలతో, అంతర్జాతీయ స్థాయి నిపుణుల (ఇంటర్నేషనల్ టెక్నీషియన్స్) పర్యవేక్షణలో ఈ యాక్షన్ ఘట్టాలను అత్యంత జాగ్రత్తగా తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంలో అల్లు అర్జున్ ఇప్పటివరకు చూడని సరికొత్త, స్టైలిష్ లుక్‌లో కనిపించనుండటం అభిమానుల్లో అంచనాలను తారాస్థాయికి చేర్చింది.

**భారీ తారాగణంతో పాన్ ఇండియా ప్రాజెక్ట్: సినిమాపై భారీ అంచనాలు**

కేవలం యాక్షన్ పరంగానే కాకుండా, తారాగణం పరంగా కూడా ఈ ప్రాజెక్ట్ ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ చిత్రంలో అల్లు అర్జున్ సరసన బాలీవుడ్ స్టార్ హీరోయిన్లు దీపికా పదుకొణె, మృణాల్ ఠాకూర్, మరియు జాన్వీ కపూర్ నటిస్తున్నట్లు సమాచారం. ముగ్గురు ప్రముఖ నాయికలు ఒకే సినిమాలో భాగం కావడం, అట్లీ టేకింగ్, బన్నీ మాస్ ఇమేజ్ కలగలిసి ఈ ప్రాజెక్ట్‌ను మరో పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్‌గా నిలబెట్టేలా కనిపిస్తున్నాయి. అయితే, ఈ సినిమాలోని యాక్షన్ సన్నివేశాల కోసం బన్నీ పడుతున్న కష్టం, రిస్క్ చూసి అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నప్పటికీ, తెరపై ఈ విజువల్ వండర్ ఒక అద్భుతమైన అనుభూతిని ఇస్తుందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.

Editor, Publisher Printer & Owner : MITIKELA URUKUNDU, PLOT NO.37, NEAR MS.9, RK VILLAS, PASUPULA ROAD, PASUPULA POST, KURNOOL, ANDHRA PRADESH - 518002.
Printed at : M K PUBLICATION AND OFFSET PRINTERS 86/297/5, MAHA LAKSHMI NAGAR, KURNOOL, ANDHRA PRADESH - 518002., Regd: RNI No.APTEL/25/A0055